అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 133 | శుక్రవారం 20-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

అణు యుద్ధం రాకూడదు..
స్పష్టం చేసిన రష్యా, చైనా, అమెరికా



- షెన్‌జెన్ త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ఉమ్మడి ప్రకటన
- అణు యుద్ధంలో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టీకరణ
- అణ్వాయుధాల ముప్పు తగ్గింపునకు చర్చలు కొనసాగించాలని నిర్ణయం
- అణ్వాయుధాల విస్తరణను నిరోధించేందుకు మూడు దేశాల అంగీకారం

ఏపీ తీరానికి అక్వాన్ తుపాను ముప్పు..

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర తుపాను
- గంటకు 13 కి.మీ. వేగంతో ఉత్తర దిశగా పయనం
- శుక్రవారం మధ్యాహ్నం గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం
- నరసాపురానికి 390 కి.మీ. దూరంలో తుపాను కేంద్రీకృతం
- ఉత్తరాంధ్ర, పరిసర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

2లో





భూపాలపల్లి నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో చేరికల కార్యక్రమం
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు
- భూపాలపల్లిలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి
- నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

మీకు ఎంత ఇచ్చినా సరిపోదు..
భారత కార్పొరేట్ దిగ్గజాలపై ప్రధాని ఫైర్



- పన్ను రాయితీల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో కార్పొరేట్ల నిర్లక్ష్యం
- ప్రభుత్వ రాయితీలను తమ జేబుల్లో వేసుకుంటున్నారని ఆగ్రహం
- ఉద్యోగాల కల్పనలో కార్పొరేట్ సంస్థలు విఫలమయ్యాయని విమర్శ
- ఉద్యోగులకు వేతనాలు పెంచడం లేదంటూ తీవ్ర అసంతృప్తి
5. 2014లో 30 శాతంగా ఉన్న కార్పొరేట్ పన్ను 22 శాతానికి తగ్గింపు
- రూ.12 లక్షల లోపు ఆదాయంపై పన్ను మినహాయింపు కల్పించామని వెల్లడి
- ప్రభుత్వ రాయితీలకు అనుగుణంగా కార్పొరేట్లు బాధ్యతలు నెరవేర్చాలని హితవు
- న్యూఢిల్లీలో ఫిక్కీ సమావేశంలో కార్పొరేట్ దిగ్గజాలపై ప్రధాని మోదీ విమర్శలు

మూడు ప్రాంతాల ఆర్థిక ప్రణాళికలే
రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్

-భారీ ప్రాజెక్టులకు ఎంఎస్ఎంఈల అనుసంధానం

-సూర్యలంక, గండికోటలకు టూరిజం మాస్టర్ ప్లాన్

-విశాఖ, తిరుపతి, అమరావతి ఎకనామిక్ రీజియన్లపై సమీక్షలో సీఎం



- మూడు ఆర్థిక ప్రాంతాలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు
- విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లలో పెట్టుబడులకు ప్రాధాన్యం
- పరిశ్రమలతో ప్రజల ఆదాయాలు, జీవన ప్రమాణాలు పెరగాలి
- భారీ ప్రాజెక్టులకు అనుబంధంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధి
- పారిశ్రామిక క్లస్టర్ల వద్ద మౌలిక సదుపాయాల కల్పన
- పరిశ్రమల అవసరాలకు ముందస్తుగా భూ సేకరణ.. ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు
- సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ అభివృద్ధి
- పోర్టులు, విమానాశ్రయాల అనుసంధానంతో పారిశ్రామిక వృద్ధి
- విశాఖలో ఏడాదిలోగా కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం పూర్తి
- సూర్యలంక, గండికోటలకు ప్రత్యేక టూరిజం మాస్టర్ ప్లాన్
- 60 ప్రాజెక్టులకు రూ.9,180 కోట్లతో ప్రతిపాదనలు
- ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక డ్యాష్‌బోర్డుల ఏర్పాటు
- అభివృద్ధి ప్రణాళికల్లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం
- పారిశ్రామిక ప్రాంతాల్లో నివాసం, విద్య, వైద్య సదుపాయాలతో టౌన్‌షిప్‌లు

మిగతా 2లో

అమరావతి, **సత్యదీపిక ఉదయం**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి రూపొందించిన విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఆర్థిక ప్రాంతాల ప్రణాళికలు అభివృద్ధికి బ్లూప్రింట్ వంటివని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు ఆర్థిక ప్రాంతాలపై అధికారులు రూపొందించిన ప్రణాళికలపై ముఖ్యమంత్రి ఒకేసారి సమీక్ష నిర్వహించారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ మూడు ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, ఇప్పటివరకు గుర్తించిన పెట్టుబడులను వాస్తవరూపంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళికల్లో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే గుర్తించి భర్తీ చేయాలని, వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పరిశ్రమలు రావడం, పెట్టుబడులు పెట్టడం మాత్రమే అభివృద్ధి కాదని..



600 మండల ప్రజా పరిషత్‌లకు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తి

-59 మండలాలలో ఎన్నికలు పెండింగ్

-పెండింగ్ మండలాలకు ఎన్నికలు నేడు నిర్వహణ

-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

2లో

పకడ్బందీ పోలీసింగ్‌కు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలకం

ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో రియల్ టైమ్ పర్యవేక్షణ

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం

420 హామీలిచ్చి ఉచిత బస్సుతోనే చేతులు దులుపుకున్నారని విమర్శ

ఫెయిల్యూర్ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారు



మచిలీపట్నం, **సత్యదీపిక ఉదయం**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో సమర్థవంతంగావినియోగించుకోవడం ద్వారా శాంతిభద్రతల పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, నేర నియంత్రణ, బందోబస్తు నిర్వహణ మరింత వేగవంతం, సమర్థవంతంగా చేపట్టవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. మచిలీపట్నం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో నూతనంగా నిర్మించి ఏర్పాటు చేసిన కృష్ణాజిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ప్రారంభించారు. సెంటర్లోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సౌకర్యాలను పరిశీలించారు. ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్, కృష్ణా, ఏలూరు జిల్లాల ఎస్పీలు వి విద్యాసాగర్

మిగతా 2లో

- పాలమూరు ప్రాజెక్టును ఎండబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందోనని ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణ
- ఎల్‌నినో పేరుతో పంటలు వేయొద్దనడం దురదృష్టకరం
- ఆంధ్రాకు లేని ఎల్‌నినో ప్రభావం తెలంగాణకే ఉందా? అని ప్రశ్న
- శ్రీనివాస్‌గౌడ్‌పై భూకబ్జా ఆరోపణలకు ఆధారాలేవి?
- అక్రమ కేసులంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ నేతల ఎదురుదాడి
- మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు

ఎంపీపీ పదవి చిచ్చు..
పాడేరు వైసీపీలో అంతర్గత కలహాలు!

రూ.15 లక్షలు తీసుకుని పదవి ఇస్తానని హామీ ఇచ్చారంటూ ఎమ్మెల్యేపై బొబ్బిలి లక్ష్మణ్ ఆరోపణలు

న్యాయం జరగకపోతే వైసీపీ నుంచి గెలిచిన అభ్యర్థుల రాజీనామాలు..
పార్టీ ఇన్‌చార్జిలకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక

పాడేరు, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి) :
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎంపీపీ పదవి కేటాయింపు వ్యవహారం రాజకీయ వివాదానికి దారితీసింది. గూడెం కొత్తవీధి మండలంలో ఎంపీపీ పదవి ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పార్టీ నాయకత్వంపై ఎంపీటీసీ అభ్యర్థి బొబ్బిలి లక్ష్మణ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు తన వద్ద రూ. 15 లక్షలు తీసుకుని ఎంపీపీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే చివరకు కుల సమీకరణాల పేరుతో లీలా ప్రసాద్ అనే వ్యక్తికి ఎంపీపీ పదవి కట్టబెట్టారని ఆయన ఆరోపించారు.

హామీ ఒకరికి.. పదవి మరొకరికి?

బొబ్బిలి లక్ష్మణ్ చేసిన ఆరోపణల ప్రకారం.. ఎంపీపీ పదవి విషయంలో ముందుగా తనకు హామీ ఇచ్చినప్పటికీ, చివరి నిమిషంలో నిర్ణయం మార్చుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో ఆర్థిక లావాదేవీలు, కుల సమీకరణాలు తెరపైకి వచ్చాయని ఆయన ఆరోపిస్తున్నారు. అయితే రూ. 15 లక్షల చెల్లింపునకు సంబంధించిన ఆధారాలు, లావాదేవీల వివరాలు ఇంకా బహిర్గతం కాలేదు. ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే స్పందన కూడా తెలియాల్సి ఉంది.

- మిగతా 4లో పేజీలో

పకడ్బందీ పోలీసింగ్‌కు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలకం

నాయుడు, కే ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్ర స్థాయిలో డీజీపీ కార్యాలయంలో కేంద్ర కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, ఇది ఆర్టీజీఎస్ వ్యవస్థకు అనుసంధానమై సమగ్ర నెట్‌వర్క్‌గా పనిచేస్తోందన్నారు. జిల్లాల్లోని సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, పోలీసు సిబ్బంది కదలికలను కమాండ్ సెంటర్ ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చన్నారు. శాంతిభద్రతలు, విపత్తులు, కీలక కార్యక్రమాలు, వీఐపీ బందోబస్తు వంటి సందర్భాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన ప్రాంతాలకు పోలీసు బలగాలను తక్షణమే మళ్లించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు.

కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు రూపొందించిన 'త్రినేత్ర' యాప్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల బందోబస్తులో విజయవంతంగా వినియోగించిన ఈ యాప్ ద్వారా పోలీసు సిబ్బంది విధుల్లో ఉన్నారా, నిర్దేశిత ప్రాంతాలను సందర్శించారా, వారి కదలికలు ఎలా ఉన్నాయనే అంశాలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించవచ్చన్నారు. ఎన్నికలను ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు పోలీసు సిబ్బందిని అభినందించారు. కమాండ్ సెంటర్ నిర్వహణలో మహిళా పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సాంకేతికంగా నైపుణ్యం కల్పించడం అభినందనీయమన్నారు.

సైబర్ నేరాలు, సాంకేతిక ఆధారిత నేరాల దర్యాప్తు కోసం ప్రతి జిల్లాలో 20 మంది సభ్యులతో ప్రత్యేక 'క్లిక్' బృందాలను ఏర్పాటు చేశామని, వారికి ప్రత్యేక శిక్షణ, ధ్రువీకరణ కోర్సులు అందించామని తెలిపారు. ఈ బృందాలు జిల్లా కేంద్రం నుంచే పోలీస్ స్టేషన్లకు సాంకేతిక సహకారం, నిపుణుల సలహాలు అందిస్తూ సైబర్ నేరాలపై వేగంగా దర్యాప్తు చేపట్టేందుకు సహాయపడతాయన్నారు.నేర పరిశోధనలో కృత్రిమ మేధస్సు (ఏఐ), ఫోరెన్సిక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడంపై పోలీసు శాఖ దృష్టి సారించిందన్నారు. ప్రతి సబ్ డివిజన్‌కు క్లూస్ టీమ్ వాహనాన్ని ఏర్పాటు చేశామని, నేరస్థలాల్లో ఆధారాలు సేకరించి వెంటనే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా స్థాయిలో 15 రకాల ఫోరెన్సిక్ కిట్లతో కూడిన ప్రత్యేక వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చి, జీపీఎస్ ద్వారా కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌తో అనుసంధానించామని తెలిపారు. నూతన క్రిమినల్ చట్టాల అమలులో రాష్ట్రంలో కన్విక్షన్ రేటు 86 శాతానికి చేరడం పోలీసు శాఖ సాధించిన మంచి ఫలితమన్నారు.

తొలుత కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కమాండ్ సెంటర్ పనితీరును పెద్ద స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. జిల్లాలోని సీసీ కెమెరాలు, డ్రోన్లు, పోలీసు బీట్ వ్యవస్థ, బాడీ వార్న్ కెమెరాలు, బీట్ వాహనాలు, ఆసుపత్రులు, ట్రామా కేర్ సెంటర్లు, పోలీస్ స్టేషన్ల వివరాలను డిజిటల్ మ్యాప్‌లో అనుసంధానించినట్లు తెలిపారు. ఒకేసారి 30 డ్రోన్ల వరకు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసే సామర్థ్యం ఉందన్నారు. వీఐపీ బందోబస్తు, భారీ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక కెమెరాలను సమకూర్చుకుని, వాటిని నేరుగా కమాండ్ సెంటర్‌కు అనుసంధానించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.త్రినేత్ర యాప్ ద్వారా పోలీసు బలగాల రూట్లు, విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలు, వారి ఫోన్ నంబర్లు, సున్నితమైన ప్రాంతాల సందర్శనల సంఖ్య, బందోబస్తు కవరేజీ, పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా తెలుసుకోవచ్చన్నారు. సిబ్బంది నిర్దేశిత ప్రాంతం నుంచి దూరంగా వెళ్లడం, విధుల్లో నిష్క్రియంగా ఉండడం, యాప్ ఆఫ్‌లైన్ కావడం వంటి అంశాలను గుర్తించి అలర్ట్ పొందవచ్చన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎస్ఓఎస్ బటన్ ద్వారా సమాచారం అందుకుని సమీప బలగాలను వెంటనే సంఘటనా స్థలానికి పంపేందుకు వీలుంటుందన్నారు. పోలింగ్ శాతం, ప్రాంతాల వారీ ఓటర్ల వివరాలు, బందోబస్తు సిబ్బంది సందర్శనల నివేదికలు కూడా ఆటోమేటిక్‌గా రూపొందుతాయని వివరించారు.

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రోబోటిక్ శస్త్రచికిత్సలు!

అమరావతి, అత్యంత ఆధునిక వైద్య సేవలను ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో అందుబాటులోకి తెచ్చేందుకు వైద్యారోగ్య శాఖ పరిశీలిస్తోంది. ముఖ్యంగా కొత్తగా ఐవిఎఫ్ సెంటర్లు, బోన్ మేరో ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలు, ఇతర అధునిక వైద్య సేవలను విస్తృతం చేసేందుకు రూ. 1,011 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందులో ముఖ్యంగా రోబోటిక్ శస్త్రచికిత్సలను బోధనాసుపత్రుల్లో దశలవారీగా ప్రవేశ పెట్టాలని యోచిస్తోంది. తొలిదశలో విజయవాడ ప్రభుత్వ బోధనాసుపత్రిలో రూ.45 కోట్లతో రోబోటిక్ శస్త్రచికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మలివిడతలో విశాఖ కేజీహెచ్, కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లోనూ రోబోటిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తోంది. మంగళగిరిలోని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో బోధనాసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాల కల్పన, నిర్మాణాల పురోగతి, ఇతర ముఖ్యాంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రూ.1,011 కోట్లతో అత్యాధునిక వైద్య సేవలు, ప్రత్యేక చికిత్సా కేంద్రాలు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ వివరించారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో తొలిసారిగా ఐదు సంతాన సాఫల్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. గుంటూరు, అనంతపురం, విజయనగరం, కాకినాడ, తిరుపతి బోధనాసుపత్రుల్లో వీటిని నెలకొల్పేందుకు రూ.17.50 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు.

డిసెంబర్ 14న ఢిల్లీలో బీసీ జనభేరి సభ

హైదరాబాద్, నవంబర్ 19 (: దేశవ్యాప్తంగా చేపట్టనున్న జాతి జనగణనలో ఓబీసీ కాలాన్ని చేర్చాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ బీసీ జనభేరి సభ నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ తరఫున హాజరుకావాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను బీసీ సంఘాల ప్రతినిధుల బృందం గురువారం గాంధీభవన్‌లో కలిసి ఆహ్వానించింది.

అనంతరం గాంధీభవన్ వద్ద మీడియాతో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల జనాభా లెక్కలు సేకరించకుండా వారి హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఓబీసీ ప్రధాని ఉన్నప్పటికీ బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. జాతీయ జనగణనలో ఓబీసీ కాలం చేర్చాలని గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది బీసీలు డిమాండ్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల బీసీ సంఘాలను సమన్వయం చేసుకుని, వేలాది మంది బీసీ నాయకులతో కలిసి ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిపారు. జనగణనలో ఓబీసీ కాలం చేర్చి బీసీ కులాల జనాభాను చట్టబద్ధంగా లెక్కించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.
బీసీలకు న్యాయం చేయని బీజేపీ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీల డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కుర్మా, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మణి మంజరి సాగర్, బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావుల నరేష్ ప్రజాపతి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఏ. సంధ్యారాణి, సిద్ధాంతం శ్యామల, గూడూరు భాస్కర్ మేరు, బండి గారి రాజు, ఇంద్రం రజక తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి..

హైదరాబాద్ : మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (గ్రాజుక్రా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్యం, పోషకాహారం, ఆహారపు అలవాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే రెండో ప్రత్యేక స్వయం సహాయక సంఘాల సమావేశం కు సంబంధించిన శిక్షణ మెటీరియల్‌ను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, గ్రాజుక్రా సీఈఓ దివ్య ఆవిష్కరించారు.
ప్రతి నెలా 4.70 లక్షల మహిళా సంఘాల్లో సమావేశాలు

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా సుమారు 4 లక్షల 70 వేల మహిళా స్వయం సహాయక సంఘాల్లో ఆరోగ్యంపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు.
మహిళలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు కుటుంబ ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై సరైన సమాచారాన్ని తెలుసుకునేలా ఈ సమావేశాలను రూపొందించారు.

600 మండల ప్రజా పరిషత్‌లకు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తి

అమరావతి,రాష్ట్రంలో మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు నిర్వహించిన పరోక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నాటికి మొత్తం 659 మండల ప్రజా పరిషత్‌లకు గాను 600 మండల ప్రజా పరిషత్‌లలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. మిగిలిన 59 మండల ప్రజా పరిషత్‌లలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తికావాల్సి ఉందని ఆయన వెల్లడించారు. వీటిలో 34 మండల ప్రజా పరిషత్‌లలో అధ్యక్ష ఎన్నికలు, 59 మండల ప్రజా పరిషత్‌లలో ఉపాధ్యక్ష ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మండల ప్రజా పరిషత్‌ల అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలను 20వ తేదీ ఉదయం 11.00 గంటలకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

మీకు ఎంత ఇచ్చినా సరిపోదు..

భారత కార్పొరేట్ దిగ్గజాలపై ప్రధాని ఫైర్

: ప్రభుత్వం ఇస్తున్న పన్ను రాయితీలను ప్రజలకు చేరకుండా కార్పొరేట్లు తమ జేబుల్లో వేసుకుంటున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. ఉద్యోగాలను సృష్టించట్లేదని, వేతనాలు పెంచట్లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో నేడు జరిగిన ఫిక్కీ సమావేశంలో ఈ మేరకు ఘాటు వ్యాఖ్యలు చేశారు.2014లో 30 శాతంగా ఉన్న కార్పొరేట్ పన్నును ప్రభుత్వం 2019 నాటికి 22 శాతానికి తగ్గించిందని ప్రధాని గుర్తు చేశారు. అంతేకాకుండా, రూ.12 లక్షల లోపు ఆదాయంపై పన్ను లేకుండా చేశామని అన్నారు. కానీ ప్రభుత్వ చర్యలకు అనుగుణంగా కార్పొరేట్లు తమ వంతు చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తు కూడా ఇలాగే కొనసాగుతుందా? అని నిలదీశారు.

భూపాలపల్లి నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

హైదరాబాద్, నవంబర్ 19
భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఏపీ తీరానికి అక్వాన్ తుపాను ముప్పు..

విజయవాడ, నవంబర్19: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపాను 'అక్వాన్' కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. గురువారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. గత 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా ఈ తుపాను పయనిస్తుందని తెలిపారు. నరసాపురానికి 390 కి.మీ., కళింగపట్నానికి 320 కి.మీ. దూరంలో.. అలాగే గోపాల్‌పూర్‌కు 410 కి.మీ., పూరీకి 470 కి.మీ., చెన్నైకి 610 కి.మీ. దూరంలో ఈ తుపాను కేంద్రీకృతమై ఉందని వివరించారు.శుక్రవారం మధ్యాహ్నానికి నరసాపురం – పూరీ మధ్య గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు. శుక్రవారం ఉత్తరాంధ్ర, పరిసర జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి,
పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో వర్షం కురుస్తుందని సూచించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉత్తరాంధ్ర తీర ప్రాంత ప్రజలకు సూచించారు. వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అణు యుద్ధం రాకూడదు..

స్పష్టం చేసిన రష్యా, చైనా, అమెరికా

చైనాలోని షెన్‌జెన్‌లో గురువారం జరిగిన త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో అమెరికా, రష్యా, చైనా దేశాలు శాంతి దిశగా ఉమ్మడి ప్రకటన చేశాయి. అణ్వాయుధాల ముప్పును తగ్గించడం, ఇంధన సరఫరాలో స్థిరత్వాన్ని కొనసాగించడం, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) తన పరిధిని దుర్వినియోగం చేయకుండా చూడడం వంటి అంశాలపై పరస్పర చర్చలు జరపాలని నిర్ణయించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'అణు యుద్ధంలో ఎవరూ విజయం సాధించలేరు.
అలాంటి యుద్ధం ఎప్పటికీ జరగకూడదు' అని మూడు దేశాల అధినేతలు తమ ప్రకటనలో స్పష్టం చేశారు. అణు ముప్పును తగ్గించడం, అణ్వాయుధాల విస్తరణను నిరోధించడానికి చర్చలు కొనసాగించాలని అంగీకరించారు.ఇంధన భద్రతకు సంబంధించి అన్ని దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల తయారీ, సరఫరాను పెంచాలని నిర్ణయించారు.
ఇంధన సరఫరాలో స్థిరత్వం ఎంతో ముఖ్యమని పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలుగా ఉన్న ఈ మూడు దేశాలు.. మారుతున్న ప్రపంచ సవాళ్లకు సమర్థంగా స్పందించేలా ఐరాసలో సంస్కరణలు చేపట్టాల్సిన
అవసరాన్ని కూడా ప్రస్తావించాయి. అంతర్జాతీయ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించాయి

మూడు ప్రాంతాల ఆర్థిక ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్

వాటి ద్వారా రాష్ట్ర ప్రజల ఆదాయాలు పెరగాలని, జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి తలసరి ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు. ప్రతి ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలు, వనరులు, అవకాశాలను వినియోగించుకుంటూ రూపొంది ం చిన అభివృద్ధి ప్రణాళికలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ అవసరమైన మేరకు మార్పులు చేయాలని సూచించారు. మూడు రీజియన్లల్లో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులు, ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రత్యేక డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూడు ప్రాంతాల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికల అమల్లో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం కచ్చితంగా ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ప్రణాళికల అమల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఆ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధుల సహకారం కూడా తీసుకుని ప్రభుత్వం యంత్రాంగం పని చేయాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టుల అమలుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేయడంతోపాటు వివిధ రూపాల్లో వారినీ భాగ స్వాములను చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సిటీ ఎకనమిక్ రీజియన్ స్కీం కింద 60 ప్రాజెక్టులకు సంబంధించి రూ.9,180 కోట్లతో సిద్ధం చేసి ప్రతిపాదనలను కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

పోర్టు ఆధారిత పరిశ్రమలతో అభివృద్ధి:

విశాఖపట్నం ఎకనమిక్ రీజియనల్ ప్రణాళికలో భాగంగా యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతానికి విశాఖ బే-టెక్ సిటీ అని పేరు పెట్టారు. వివిధ పేర్లను పరిశీలించిన అనంతరం సీఎం చంద్రబాబు విశాఖ బే-టెక్ సిటీ పేరును ఖరారు చేశారు. హైదరాబాద్ నగరంలో సైబరాబాద్ పేరుతో ఓ నగరాన్ని అభివృద్ధి చేసినట్టుగానే బే-టెక్ సిటీ పేరుతో విశాఖకు అనుబంధంగా మరో నగరాన్ని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అలాగే వీఈఆర్ స్టీరింగ్ కమిటీలో నగర మేయర్‌కు చోటు కల్పించాలని సీఎం సూచించారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలో వివిధ విభాగాలకు సంబంధించి 167 ప్రాజెక్టులకు గానూ 64 ప్రాజెక్టులు అమల్లోకి వచ్చాయని సీఎం వివరించారు. విశాఖకు చెరో వైపు ఉన్న విజయనగరం, అనకాపల్లి వైపు అభివృద్ధి జరుగుతోందని, ఆ ప్రాంతాల్లో అవసరమైన మేరకు ముందుగానే భూమిని గుర్తించి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. అలాగే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భూ లభ్యత తక్కువగా ఉంటుందని దీనివల్ల పారిశ్రామికాభివృద్ధికి కొంత ఇబ్బంది ఉందన్నారు. ఈ మేరకు ఈ జిల్లాల్లో కూడా ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. దీనికోసం అవసరమైతే పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. విశాఖలో ఏడాదిలోగా కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని, తదుపరి సీఐఐ భాగస్వామ్య సదస్సును అందులోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోర్టుల ఆధారిత ఆర్థిక వ్యవస్థకు విస్తృత అవకాశాలున్నాయని, పరిశ్రమలకు అవసరమైన లాజిస్టిక్స్, పోర్టులు, విమానాశ్రయాల అనుసంధానాన్ని మెరుగుపరిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి పారిశ్రామిక ప్రాంతం వద్ద అవసరమైన నివాస, విద్య, వైద్యం, రవాణా సదుపాయాలతో టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత...

తల్లినేడే అనంతలోకానికి తనయుడు జాడ ఇంకా తెలియలేదు

కొత్తపేట, నవంబర్ 19.
(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)14 వతేది మృత్యువుతో పోరాడుతున్న తల్లి అర్నాబ్ తుఫాన్ నుండి కనబడని తనయుడు, అంశం మన పత్రికలో ప్రచురణం జరిగింది. ఐదు రోజులు అతల్లి ప్రాణాన్ని కోల్పోకుండా తనయుని చివరిచూపుకు నోచుకోని దుస్థితి
వచ్చింది.కొన్ని జీవితాలు అంతేనేమో..
స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లయింట్ ఇవ్వాలని వెళితే..
చల్లభత్తుల వెంకటేష్ భార్య చల్లభత్తుల మంగ తన తో పాటు సుకువెళ్లి రావులపాలెం లో కాపురం వుంటున్నారని. స్థానిక స్టేషన్లో ఇవ్వగా అంతకు ముందే
వెంకటేష్ భార్య భర్త వెంకటేష్ తన ఆధార్ కార్డు తీసుకుని వెళ్ళిపోయాడుతమ కుమార్డు పుట్టిన రోజు నాడే అని భార్య చెపుతుందిం.చివరకి.. చివరి చూపు కూడా నోచుకోని వెంకటేష్ వున్నా డో లేడో కూడా స్పష్టత లేని పరిస్థితి నెలకుంది.బంధువులు, స్నేహితులు స్థానికులు ఎంతో



ఆవేదన చెందుతున్నారు.
ఒకే సారి ఆ కుటుంబంలో నెల కొన్న విషాద సంఘటనలను చూసి.
ఇంకా లోతుల్లోకి వెళితే వెంకటేష్
కొన్ని నెలల క్రిందట వారి బంధువులతో తన మొబైల్ తో



సంభా సిస్తూ నాకు బ్రతకాలని లేదని చెప్పాడని.
తెలియజేస్తుంటే భయందోళన చెంతున్నారు బంధువులు, స్థానికులు. ఇప్పటికైనా పోలీసు వారు తగు దర్యాప్తు చేసి ఆచూకీ తెలుసుకుంటే మంచిదని. ఆవేదన చెందుతున్నారు.

విద్యార్థులు అందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి కొప్పర్తి శిరీష



నర్సాపురం నవంబర్ 19 సత్య దీపిక ఉదయం విలేకరి.
విద్యార్థులందరు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ రోజు మొగల్తూరు మండలం మొగల్తూరు మరియు ముత్యాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నర్సాపురం మండల న్యాయ సేవాధికార చైర్మన్ ఎ. వాసంతి ఆదేశాల మేరకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు స్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అంభిక మరియు సూర్య కుమారి లు ఆయా పాఠశాలల్లో అధ్యక్షత వహించగా ప్యానెల్ లాయర్లు జి. శివాజి చక్రవర్తి , కె. శిరీష పాల్గొని విద్యార్థులు కుటుంబంలో ఉన్న పెద్దవారి నుంచి నైతిక విలువలు నేర్చుకోవాలని, స్కూల్ లో కానీ, బయట గాని ఎవరైనా ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా, మాట్లాడినా వెంటనే తల్లిదండ్రులకు గాని టీచర్స్, స్నేహితులకు గాని చెప్పాలన్నారు. ఫేసుబుక్, ఇంస్ట్రా మొదలగు వాటికీ విద్యార్థులు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను విద్యార్థులే వ్యతిరేకించాలని పోక్సో చట్టం 2012, డ్రగ్స్ కి సంభందించిన చట్టాలు చాలా కఠినమైనవి, ఈ కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని అన్నారు. మూడు సురక్షిత నియమాలైన " కాదు అని చెప్పు, దూరంగా కదులు, ఎవరికైనా చెప్పు " వాటి పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పారాలీ గల్‌వాళ్లంటర్‌డి. వరలక్ష్మి,ఉపాధ్యాయులు,విద్యారలు పాల్గొన్నారు.

కరెడ్ల స్వర్ణ మాలతి గంగాభవాని కొవ్వూరు సర్పంచ్ అభ్యర్థినీగా బరిలో నిలిచినారు.

కాకినాడ రూరల్ నవంబర్ 19 సత్య దీపిక ఉదయం:
కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ ఆశీస్సులతో కూటమి అభ్యర్థి గా బరిలో నిలిచిన కరెడ్ల గోవిందు సతీమణి కరెడ్ల స్వర్ణ మాలతి గంగాభవాని కొవ్వూరు సర్పంచ్ కి పోటీ చేయుచున్నమని గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు సపోర్టు ఉండాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా హాజరైన భారీ ఎత్తున ర్యాలీగా ఇంటింటి కి ప్రచారం ముమ్మరం గా చేస్తున్నామని గోవిందు పత్రికాపూర్వకంగా మాట్లాడుతూ తెలిపారు.

గ్రామ అభివృద్ధి లక్ష్యం ప్రజాసేవ ధ్యేయం ఒక్క అవకాశం కల్పించండి

గంగనాపల్లి సర్పంచ్ అభ్యర్థిగా ముమ్మిడి వి.వి. సుభాష్



కాకినాడ రూరల్ నవంబర్ 19 సత్య దీపిక ఉదయం:
కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ గంగనాపల్లి గ్రామంలో చైతన్య నగర్ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం మద్దతుగా గ్రామ అభివృద్ధి లక్ష్యం ప్రజాసేవ ధ్యేయం ఒక్క అవకాశం కల్పించండి
గంగనాపల్లి ముమ్మిడి సుభాష్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచినారు వార్డ్ నెంబర్ లు 9,10,11 కి కూటమి అభ్యర్థిలు ప్రచారం ముమ్మరం.
గ్రామ ప్రజల ఆశీస్సులతో విస్తృతంగా ప్రచారం ముమ్మరం హాజరైన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు ఎంపీపీ దొండపాటి కృష్ణవేణీ, వైస్ ఎంపీపీ చింతా ప్రసాద్ ,ఎంపీటీసీ సభ్యులును అభినందించిన గుబ్బల శ్రీనివాస్





రాజోలు, నవంబర్ 19; సత్య దీపిక ఉదయం విలేకరి రాజోలు మండలం రాజోలు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ ఎన్నికలో ఏకగ్రీవం గా ఎన్నుకైనా రాజోలు మండల పరిషత్ అధ్యక్షురాలు దొండపాటి కృష్ణవేణీ గారిని, ఉపాధ్యక్షులు చింతా ప్రసాద్ గారిని, ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీటీసీ సభ్యులును అభినందించిన గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ గారు, రాజోలు జడ్పీటీసీ కాండ్రేగుల రామ కృష్ణ గారు, కూటమి నాయకులు...

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



అనకాపల్లి నవంబర్ :19(సత్యదీపిక ఉదయం బ్యూరో)అనకాపల్లి జిల్లా వి మాడుగుల నియోజకవర్గం మాడుగుల హెడ్ క్వార్టర్ లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి పిల్లలకు చాక్లెట్లు పంచి స్థానిక హాస్పిటల్లో రోగులకు పాలు రోట్లో పంచి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పడాల కొండలరావు ఇన్చార్జి మాడుగుల కాన్జెన్సీ ఇన్చార్జి మాట్లాడుతూ ఇందిరాగాంధీ చేసిన దేశానికి చేసిన సేవలు పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడడం జరిగిందని తెలిపారు అలాగే పాత్రపల్లి రాంబాబు అలాగే జడ్పిటిసి భవాని అలాగే సంతోష్ ఏడుకొండల మొదలగు వారు పాల్గొన్నారు

త్రిముఖ పోటీ లో కొత్తపేట

టీడీపీ అధికారిక అభ్యర్థికి రెబల్ పోటీ

వైసీపీ అభ్యర్థితో కలిపి త్రిముఖ సమరం!

కాపు పోరాట నాయకుడు స్వర్గీయ సలాది స్వామినాయుడు కుటుంబం మద్దతుతో ప్రముఖులమద్దత్తు, అపార అనుభవంతో పోటీలో దేవపాటి వెంకటేశ్వర రావు



కొత్తపేట, నవంబర్ 19.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)కొత్తపేట పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఓ నూతన అధ్యాయాన్ని సృష్టించబోతుంది. పంచాయతీలో త్రిముఖ పోటీ నేను తగ్గేది లే అంటూ ఒకకరికొకరు వారి వారి నమ్మకాలను ఆధారంగాచేసుకుని బరిలో వున్నారు. కూటమి తరఫున టీడీపీ అధికారిక అభ్యర్థిగా ఎల్లమెల్లి సందీప్ బరిలో నిలవగా, అదే పార్టీ నుంచి టికెట్ ఆశించి న దేవపాటి వెంకటేశ్వరరావు రెబల్ అభ్యర్థిగా పోటీకి దిగుతున్నారు.మరోవైపు వైసీపీ అభ్యర్థిగా గుత్తుల వాసు ఎన్నికల బరిలో నిలిచారు. ఇప్పటికే టీడీపీ నుంచి ఎల్లమెల్లి సందీప్, టీడీపీ రెబల్ అభ్యర్థి దేవపాటి వెంకటేశ్వరరావు నామినేషన్లు దాఖలు చేయగా, వైసీపీ అభ్యర్థి గుత్తుల వాసు రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. దీంతో ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారింది.ఈ ఎన్నికల్లో మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. టీడీపీ అధికారిక అభ్యర్థి ఎల్లమెల్లి సందీప్, వైసీపీ అభ్యర్థి గుత్తుల వాసు ఇద్దరూ ఒకే గ్రామమైన పనసలదొడ్డికి చెందినవారు. అంతేకాకుండా ఇద్దరూ ఒకే బీసీ (శెట్టిబలిజ) సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం. మరోవైపు టీడీపీ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉన్న దేవపాటి వెంకటేశ్వరరావు బీసీ (కరకాల భక్తులు) సామాజిక వర్గానికి చెందినవారు.టీడీపీ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న దేవపాటి వెంకటేశ్వరరావుకు పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పించకపోవడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి అవకాశం కల్పించాలనే నిర్ణయం తీసుకోవడంతో తనకు టికెట్ దక్కలేదని దేవపాటి వర్గీయులు చెబుతున్నారు. అయితే, కాపు పోరాట నాయకుడు స్వర్గీయ సలాది స్వామినాయుడు కుటుంబం మద్దతుతో దేవపాటి వెంకటేశ్వరరావు ఎన్నికల బరిలో నిలవనుండటం ఈ పోరులో మరో ఆసక్తికర పరిణామంగా మారింది.దీంతో ఒకే పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉండటం, మరోవైపు ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు శెట్టిబలిజ సామాజిక వర్గ అభ్యర్థులు వేర్వేరు పార్టీల తరఫున బరిలో నిలవడం ఈ ఎన్నికలపై ఆసక్తిని పెంచుతోంది.మొత్తంగా కొత్తపేట పంచాయతీలో ఈ త్రిముఖ పోరు ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తుందో,అభ్యర్థుల మధ్య పోటీ ఏ స్థాయిలో ఉండబో తుందో ఓటర్లు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారో కొన్ని రోజుల్లో నే ఎన్నికల ఫలితాల చూడనున్నాం, అనుభవాలకు ప్రజలు కుర్చీ వేస్తారో, సామాజిక వర్గంలో కూటమికి వేస్తారో, మరి ముఖ్యంగా అదే గ్రామలో బలమైన వ్యక్తులు ఇద్దరూ పంచుకుంటారో.. గట్టి పోటీ ఐతే ఉంటుందని స్పష్టంగా అర్థమౌతుంది.ంతో ఉత్కంఠగా ఈ పోటీలో ఎవరిని కొత్తపేట సర్పంచ్ కుర్చీ వరిస్తోందో ఓటరు మహాసయులే తెల్చాలి.

ఘనంగా MPTC ప్రమాణ స్వీకార కార్యక్రమం



శిరంగు వీరబాబు గారు వీూజ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం
ప్రజల ఆశీస్సులు, అభిమానుల ఆనందోత్సాహాల మధ్య శిరంగు వీరబాబు గారు గుడాల ఁ తాటికోన వీూజ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో భాధ్యత అప్పగించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శిరంగు వీరబాబు గారికి శుభాకాంక్షలు తెలిపారు.
ప్రజాసేవే లక్ష్యం– గ్రామాభివృద్ధే ధ్యేయం!

బోడపాటి పుణ్యవతి గోపి - కడియం ఎంపీపీ..



కడియం నవంబర్19(సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్):
దేశవ్యాప్త ప్రసిద్ధి చెందిన కడియం మండలంలో సర్పంచ్ అవ్వడమే ఓ అదృష్టంగా భావిస్తారు. అలాంటిది ఏకంగా మండలాధ్యక్ష పదవి చేపడం అంటే మామూలు విషయం కాదు.అందులోనూ నర్సరీ రైతు. గురువారం అదే ఆవిష్కరించబడింది. కడియపులంక అంబికా నర్సరీ రైతు బోడపాటి పుణ్యవతి గోపి ఎంపీపీగా ఎన్నిక కాబడ్డారు . వీరి పేరును ముందుగానే ప్రకటించి మండల పరిషత్తు ఎన్నికలకు వెళ్లిన విషయం తెలిసిందే. మొత్తం 22 ఎంపిటీసి స్థానాల్లో 20 స్థానాలు కూటమి పార్టీ అభ్యర్థులు విజయ ధంకా మోగించారు. దీంతో ఎంపీపీ ఎన్నిక నామ మాత్రమే.ఎంపిపిని ఎంపిటీసి లు చేతులెత్తి ఎన్నుకున్నారు. కడియపులంక 6వ స్థానం టిడిపి నుంచి పుణ్యవతి గెలుపొందగా అదే గ్రామం ఒకటవ స్థానం నుంచి గోపి విజయం సాధించారు. దంపతులిద్దరూ ఎంపిటిసి లుగా గెలవడం అందులో పుణ్యవతి ఎంపీపీ బాధ్యతలు చేపట్టడం విశేషం.ఎంకామ్ చదివిన పుణ్యవతి 2014 మండల పరిషత్ ఎన్నికల్లో టిడిపి నుంచి ఎంపీటీసీగా గెలుపొందారు. ఆ అనుభవంతో ఎంపీపీ పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తదితర పెద్దల సహాయ సహకారాలతో మండలంలో ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా పుణ్యవతి పేర్కొన్నారు.

ఎంపీపీ పదవి చిచ్చు..
పాడేరు వైసీపీలో అంతర్గత కలహాలు!

కుల సమీకరణాలా? రాజకీయ వ్యూహమా?

గూడెం కొత్తవీధి మండలంలో ఎంపీపీ పదవి ఎంపిక వెనుక కుల సమీకరణాలు పనిచేశాయన్న ఆరోపణ ఇప్పుడు రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. స్థానిక నాయకుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చారా? గెలుపులో కీలక పాత్ర పోషించిన నాయకులకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టారా? లేక పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రాజీనామాల హెచ్చరికతో పార్టీకి సంకేతాలు!


తమకు న్యాయం జరగకపోతే వైసీపీ నుంచి గెలిచిన అభ్యర్థులందరూ రాజీనామా చేస్తారని బొబ్బిలి లక్ష్మణ్ హెచ్చరించడం ఈ వివాదానికి మరింత రాజకీయ ప్రాధాన్యత తీసుకొచ్చింది. అంతేకాకుండా పార్టీ ఇన్‌చార్జిల దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్లనున్నట్లు ప్రకటించారు. ఈ హెచ్చరిక కార్యరూపం దాలిస్తే మండల స్థాయిలో పార్టీ నాయకత్వానికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది.

అధిష్ఠానం జోక్యం చేసుకుంటుందా?

స్థానిక సంస్థల పదవుల కేటాయింపు విషయంలో నాయకుల మధ్య ఏర్పడే అసంతృప్తిని సకాలంలో పరిష్కరించకపోతే, అది పార్టీ అంతర్గత ఐక్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎంపీపీ పదవి చుట్టూ ఆర్థిక లావాదేవీల ఆరోపణలు రావడం పార్టీ నాయకత్వానికి రాజకీయంగా సున్నితమైన అంశం.మొత్తానికి గూడెం కొత్తవీధి మండల ఎంపీపీ పదవి వివాదం ఇప్పుడు స్థానిక స్థాయిని దాటి పార్టీ అధిష్ఠానం దృష్టికి వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది.

బొబ్బిలి లక్ష్మణ్ చేసిన ఆరోపణల్లో వాస్తవాలేమిటి? ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు దీనిపై ఏం వివరణ ఇస్తారు? రూ. 15 లక్షల ఆరోపణలకు ఆధారాలున్నాయా? అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకులకు పార్టీ నాయకత్వం ఎలా న్యాయం చేస్తుంది? అన్నది వేచి చూడాల్సి ఉంది.

సఖినేటిపల్లి MPP రావూరి నాగరాజు బాధ్యతలు



సఖినేటిపల్లి నవంబర్ 19
సచ్చిదీపిక ఉదయం విలేకరి
సఖినేటిపల్లి మండల పరిషత్ అధ్యక్షుడిగా మోరి వీూజ రావూరి నాగరాజు ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. వీూగా నాగరాజు బాధ్యతలు చేపట్టడంతో మోరి గ్రామంతో పాటు మండలంలోని ఆయన అభిమానుల్లో ఆనందం నెలకొంది.

కొత్తపేట మండల పరిషత్ అధ్యక్షురాలిగా శిరీష
వైస్ చైర్మన్ గా కుడిపూడి గణపతి





కొత్తపేట, నవంబర్19.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
కొత్తపేట మండల పరిషత్ అధ్యక్షురాలిగా చోడపనీడి శిరీష భాస్కరరావు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు . ఈమె కొత్తపేట ఎంపీటీసీ -4 స్థానం నుండి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఎంపీటీసీ -1స్థానం నుంచి ఎన్నికైన కుడిపూడి గణపతి వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు మరో 20 మంది ఎంపీటీసీ సభ్యులు చేత మండల రిటర్నింగ్ అధికారిణి కె ఎస్ వి విశాలాక్షి కొత్తపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తపేట మండలం నుండి 22 మంది ఎంపీటీసీ సభ్యులు ఎన్నికయ్యారు

మా పిల్లలకు జాబుల్లేవ్, కరెంట్ బిల్లు కూడా మాఫీ లేదు..

2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డిపై ఇప్పటికే నిరుద్యోగులు రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టారని తెలిసిందే. ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఒక్క జాబ్ కూడా ఇవ్వలేదని ఓ మహిళ ఫైర్ అయ్యింది. సిద్దిపేటలో రేవంత్ రెడ్డికి సభకు హాజరైన ఆ మహిళ కాంగ్రెస్ కండువా వేసుకొని మరీ ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.సదరు మహిళను మీడియా పలుకరించగా.. కూలీ పనులు చేసి మా పిల్లలను కష్టపడి చదివించాం.. కానీ రేవంత్ రెడ్డి వచ్చినంక మాకు 40 ఏండ్లు వచ్చినా జాబ్ రాకపాయే అని మా పిల్లలు ఎంతో బాధపడుతున్నరని ఆవేదన వ్యక్తం చేసింది.. మాకు వ్యవసాయం లేదు.. పిల్లలకు జాబుల్లేవ్.. కరెంట్ బిల్లు కూడా మాఫీ లేదు.. కరెంట్ బిల్లు రూ.800 కడుతున్నం.. ఎన్ని సార్లు ఆఫీసుల చుట్టూ తిరిగినా కాదమ్మా.. అక్కడిదాకా మమ్మల్ని పోనిస్తరా..? అని వాపోయింది.

"పురుషుల సేవలకు కాకినాడ లయన్స్ క్లబ్ సఖి నీరాజనం"అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు లయన్స్ క్లబ్ సఖి ఘన సత్కారం

కాకినాడ సిటీ నవంబర్ 19 సత్య దీపిక ఉదయం:
అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ లయన్స్ క్లబ్ సఖి ఆధ్వర్యంలో సత్యవతి హైట్స్, చీడిగలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజానికి వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురు ప్రముఖులను క్లబ్ అధ్యక్షురాలు లయన్ అంబటి వెంకటేశ్వరి గారు, కార్యదర్శి లయన్ చి. సావిత్రి మరియు క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రేపూరు రైతు, రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, రిటైర్డ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇంజనీర్, డాక్టర్, ఉపాధ్యాయుడు మరియు న్యాయవాదిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు అంబటి వెంకటేశ్వరి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో పురుషుల పాత్ర, వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ప్రతి మహిళ విజయప్రస్థానంలో పురుషుల సహకారం, ప్రోత్సాహం, తోడ్పాటు ఎంతో కీలకమని, కుటుంబం నుంచి సమాజం వరకు పురుషులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మహిళల అభివృద్ధి, విజయాల్లో పురుషుల సహకారం మరువలేనిదని అన్నారు.అనంతరం సత్కారం అందుకున్న వారి తరఫున న్యాయవాది స్పందిస్తూ, లయన్స్ క్లబ్ సఖి నిర్వహిస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలోని ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి, గౌరవించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు, కార్యదర్శి మరియు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
సమాజంలో సేవాభావాన్ని ప్రోత్సహిస్తూ, వివిధ వర్గాల వ్యక్తులను గుర్తించి గౌరవించే దిశగా లయన్స్ క్లబ్ సఖి చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.

టీడీపీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక
పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి.



కొత్తపేట, నవంబర్ 19.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన న్యాయవాది చీకరమిల్లి వెంకట కరుణ్ కుమార్, చీకరమిల్లి హంసలేఖ (మాజీ స్కూల్ కమిటీ చైర్మన్)తో పాటు మరో 15 కుటుంబాలు గురువారం వైయస్సార్సీపీలో చేరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో పార్టీలో చేరిన వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రజల మద్దతుతో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఅముడా మాజీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు,మాజీ సర్పంచ్ సాగి బంగార్రాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు మట్టపర్తి వెంకటరావు, ఎంపీటీసీ మాజీ సభ్యులు ముళ్ళ జనార్దన రావు, పోలుమాటి అంజలి కుమారి, నంది వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

"పురుషుల సేవలకు లయన్స్ క్లబ్ సఖి నీరాజనం"అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు లయన్స్ క్లబ్ సఖి ఘన సత్కారం



కాకినాడ సిటీ నవంబర్ 19 సత్య దీపిక ఉదయం:
అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ సఖి ఆధ్వర్యంలో సత్యవతి హైట్స్, చీడిగలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సమాజానికి వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురు ప్రముఖులను క్లబ్ అధ్యక్షురాలు లయన్ అంబటి వెంకటేశ్వరి గారు, కార్యదర్శి లయన్ చి. సావిత్రి మరియు క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో రేపూరు రైతు, రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, రిటైర్డ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇంజనీర్, డాక్టర్, ఉపాధ్యాయుడు మరియు న్యాయవాదిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు అంబటి వెంకటేశ్వరి గారు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో పురుషుల పాత్ర, వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ప్రతి మహిళ విజయప్రస్థానంలో పురుషుల సహకారం, ప్రోత్సాహం, తోడ్పాటు ఎంతో కీలకమని, కుటుంబం నుంచి సమాజం వరకు పురుషులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మహిళల అభివృద్ధి, విజయాల్లో పురుషుల సహకారం మరువలేనిదని అన్నారు.అనంతరం సత్కారం అందుకున్న వారి తరఫున న్యాయవాది స్పందిస్తూ, లయన్స్ క్లబ్ సఖి నిర్వహిస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలోని ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి, గౌరవించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు, కార్యదర్శి మరియు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సమాజంలో సేవాభావాన్ని ప్రోత్సహిస్తూ, వివిధ వర్గాల వ్యక్తులను గుర్తించి గౌరవించే దిశగా లయన్స్ క్లబ్ సఖి చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.

గోకవరం ఎంపీపీ ఎన్నికల్లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో పర్యవేక్షించిన విప్,ఎన్నికల అబ్జర్వర్ గా ఎస్వీఎస్ అప్పలరాజు - విజయవంతంగా ముగిసిన ఎన్నిక



తూర్పుగోదావరి జిల్లా, గోకవరం నవంబర్ 19
సత్య దీపికా ఉదయం ఉదయం విలేకరి
గోకవరం మండల ప్రజా పరిషత్ ఎన్నికలకు కూటమి ప్రభుత్వం విప్ గా, ఎన్నికల అబ్జర్వర్ గా నియమించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశానుసారం మండల ప్రజా పరిషత్ ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలను దగ్గరుండి పర్యవేక్షించారు.అనంతరం గోకవరం మండలం స్పెషల్ ఆఫీసర్, ఎన్నికల అధికారికి, గోకవరం ఎంపీడీవోకు విప్ పత్రాన్ని అందించి ఎన్నికలను నిర్వహించారు

రెండు లారీలు వెళ్తుండగా కూలిన వంతెన..
ఒక లారీలో చెలరేగిన మంటలు



చండీగఢ్: ఒక వంతెనపై రెండు లారీలు వెళ్తుండగా అది కూలిపోయింది. ఒక లారీలో మంటలు చెలరేగాయి. పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. మంటలను అదుపు చేయడంతో పాటు సహాయక చర్యలు చేపట్టారు. (దీతీఅఽస్రవ ఽశీశ్రీశ్రీఖఱూంవం) పంజాబ్‌లోని పాటియాలా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం ఉదయం 6 గంటల సమయంలో పాటియాలా-సంగ్రూర్ బైపాస్‌లోని పాసియానా గ్రామం సమీపంలో భాక్రా మెయిన్ లైన్ కాలువపై ఉన్న ఐరన్ బ్రిడ్జిపై రెండు లారీలు ప్రయాణించాయి. అయితే ఉన్నట్టుండి ఆ వంతెన కూలిపోయింది. దీంతో ఆ రెండు లారీలు వంతెన శిథిలాల వద్ద చిక్కుకున్నాయి. ఒక లారీలో మంటలు చెలరేగాయి.కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఒక లారీలో చెలరేగిన మంటలను ఫైర్ సిబ్బంది ఆర్పివేశారు. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని అధికారులు తెలిపారు. రెండు లారీల డ్రైవర్లు స్వల్పంగా గాయపడినట్లు చెప్పారు. ఈ మార్గంలోని ట్రాఫిక్‌ను మరో రహదారి వైపు మళ్లించినట్లు వివరించారు. ఐరన్ బ్రిడ్జి కూలిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.మరోవైపు పాటియాలా బైపాస్‌లోని భాక్రా మెయిన్ లైన్ కాలువపై 60 మీటర్ల పొడవైన స్టీల్ ట్రస్ బ్రిడ్జిని పంజాబ్ ప్రభుత్వ పీడబ్ల్యూడీ పర్యవేక్షణలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్వో) 2016లో నిర్మించింది. నాలుగు లేన్ల పటియాలా బైపాస్ రోడ్డును 2018లో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ)కు అప్పగించారు. దీంతో ప్రస్తుతం ఈ మార్గాన్ని ఎన్‌హెచ్ఏఐ నిర్వహిస్తున్నది. అయితే భాక్రా కాలువపై ఎడమ వైపు ఉన్న ఈ స్టీల్ బ్రిడ్జి కొంత కాలంగా ఊగుతున్నట్లు స్థానికులు ఆరోపించారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

గజ్జరంలో కాకర్ల వెంకట అచ్యుత ప్రచారం

వంశీ నాయకత్వం వర్ధిల్లాలంటూ జన నినాదాలు



తాళ్లపూడి, నవంబర్19 సత్యదీపిక ఉదయం:– తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో కాకర్ల వంశీ నాయకత్వంలో ఆమె సతీమణి వెంకట అచ్యుత ప్రెసిడెంట్ గా పోటీ చేయుచున్న కారణంగా వందల మంది మహిళలతో పెద్దలు, నాయకులు సహకారంతో ఇంటింటికి



ప్రచారంలో భాగంగా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీహరి, బాబ్జి, ఓలేటి రాము, నాగరాజు, మరింతమంది అభిమానులు శ్రేయోభిలాషుల మధ్య ప్రచారం హోరుగా సాగింది.

చింతపల్లి మండలంలో వైసీపీ హవా..

ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం





చింతపల్లి, నవంబర్19 సత్యదీపిక ఉదయం : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మండల పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) పోటు కురి దేవిని వైసీపీ అభ్యర్థిగా ఎన్నుకున్నారు. అలాగే వైస్ ఎంపీపీగా దాసరి దార లక్ష్మిని వైసీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. మండల పరిషత్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు కీలక పదవులను దక్కించుకోవడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు

ముగిసిన 33 వ సప్తాహ మహోత్సవాలు



జంగారెడ్డిగూడెం, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాస మహోత్సవములలో భాగంగా 33 వ సప్తాహ మహోత్సవములు ఉదయం గం.10.00 లకు జరిగిన పూర్ణాహుతితో ముగిశాయి. అనంతరం సప్తాహ దీక్షావిరమణ గావించి, ఈ కార్తీకమాస సప్తాహమహోత్సవములలో నిర్విరామముగా భజనలు చేసిన 4 భజన మండలి వారిని సత్కరించి వేద ఆశీర్వచనం గావించి ప్రసాదములు అందజేసి నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలియజేశారు.

సమాజం పట్ల మహిళల్లో చైతన్యం పెరగాలి



కొత్తపేట, నవంబర్19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : ప్రస్తుత సమాజ స్థితిగతులను మహిళలు అవగాహన చేసుకుని చైతన్య వంతం కావలసిన అవసరం ఉందని కొత్తపేట వి కె వి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు సిహెచ్. నాగ శ్రీలక్ష్మి అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కొత్తపేట ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలోగురువారం గ్రంథ పాలకురాలు కె.సునీత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి నాగ శ్రీలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు, హింస, అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. వీటిని అరికట్టాలంటే మహిళల్లో విద్యతో కూడిన చైతన్యం అవసరమన్నారు. విద్యార్థి దశనుంచే బాలికలకు మహిళా చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన అవసర మన్నారు. మహిళలు, బాలికలు సమాజంలో నిర్భయంగా జీవించాలంటే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం శ్రీలక్ష్మిని దుస్సాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఏడిద సత్తి రాజు, విశ్రాంత లైబ్రేరియన్ చామకూర నాగేశ్వరరావు, సామాజిక వేత్త కాండ్రేగుల గంగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

(గత సంచిక తరువాయి)

ఆంజనేయుడు : సుగ్రీవుని మంత్రి ఆంజనేయుడు. ఆంజనేయుడు సుగ్రీవునకూ శ్రీరామునికి మైత్రిని సంఘటపరిచినాడు. ఆంజనేయుడంటే భగవదన్వేషణాపరమైన బుద్ధి. సర్వవ్యాపక భగవ తత్త్వమును ఉపాసించేవాడు. మనసు యొక్క సంశయాత్మక మాయను విసర్జింపజేసి విశుద్ధతత్త్వముతో అంటి ఉండేది. సుగ్రీవునికి మంత్రి అన్నదానిలో అంతరార్థం అదే మాయను విడిచి (వాలిని విడిచి) విశుద్ధతత్త్వమును (సుగ్రీవుని) అంటి వుండేవాడు ఆంజనేయుడు.

స్వయం ప్రభ : స్వయంప్రభ అనే ఆమె సీతాన్వేషణ చేస్తూ చీకటి గుహలో ప్రవేశంచి దిక్కు తెలియని వానరులను హఠత్తుగా బైటపడవేసినది. స్వయంప్రభ వృత్తాంతము ఎక్కడా పెద్దగా కన్పించదు. వాల్మీకి కావాలని సృష్టించిన పాత్ర ఇది. తనంతట తానే స్వయంగా పుట్టిన ప్రకాశం. సాత్విక వృత్తుల కావాలని సృష్టించిన పాత్ర ఇది. పెద్దగా కన్పించదు. వాల్మీకి కావాలని సృష్టించిన పాత్ర ఇది. స్వయంప్రభ అనగా సాధకునిలో తనంతట తానే స్వయంగా పుట్టిన ప్రకాశం. సాత్విక వృత్తులతో భగవత్ ఉపాసన గావించే సాధకులకు సంసారిక బాధలు ఎదురయ్యి సాధన గట్టిగా సాగినపుడు బాధలు హఠాత్తుగా మాయమై భగవత్ స్వయంప్రకాశం దర్శనమివ్వడం ఇందులో అంతరార్థం.

సంపాతి కథ : సముద్ర తీరంలో కూర్చుని వానరులు సీత జాడ తెలియక విలపిస్తూ ప్రాయోపవేశం చేసి చనిపోవడానికి నిశ్చయించుకుని తమలో తాము 'సీతను రక్షించడాన్ని రావణునితో పోరి ప్రాణాలు విడచిన జటాయువు మన కంటే ఎంత గొప్పవాడు అనుకుంటుంటే ఆ మాటలు విన్న సంపాతి ఎగరలేక పడియుండి వానరుల దగ్గరకు దేకుకుంటూ వచ్చి తన తమ్ముడు జటాయువు మరణవార్త విని దుఃఖించింది.

కశ్యపునికి వినత వలన కల్గిన సంతానం గరుత్మంతుడు, అనూరుడు అన్నదమ్ములు. అనూరుడికి సంపాతి, జటాయువు అను బిడ్డలు కలరు. సంపాతి జటాయువు చిన్నతనంలో తమ శక్తిని పరీక్షించుకునేందుకు పోటీపడి పైకెగిరి సూర్యున్ని మ్రింగాలని ఉద్దేశించి సూర్యుని దగ్గరకు ఎగురుతుండగా సూర్యుని వేడిమికి జటాయువు రెక్కలు మాడిపోయే ప్రమాదం గమనించి సంపాతి తన రెక్కలను అడ్డుపెట్టగా సంపాతి రెక్కలు మాడిపోయాయి ప్రాణాలు మాత్రం మిగిలి దక్షిణ సముద్ర తీరంలో పడిపోయినది. జటాయువు రక్షింపబడినది. సంపాతి వానరులు మాటలు విని జటాయువు చనిపోయినందుకు దుఃఖించి వానరులకు రావణుడు సీతను ఎత్తుకుపోయి లంకలో సంగతి తెలియపరచినది. సీత అశోకవనంలో రాక్షసస్త్రీల మధ్యన బాధపడుతూ యుందని సంపాతి వానరులకు తెలియజేసిన వెంటనే సంపాతికి తిరిగి రెక్కలు మొలచినవి. కశ్యపునకు పుట్టిన గరుత్మంతుడు, అనూరుడు అను వారు అన్నదమ్ములు అనగా భగవంతుని వల్ల పుట్టిన వేదము (గరుత్మంతుడు) వేదాంతము అనగా ఉపనిషత్తులు (అనూరుడు) అని అంతరార్థం. గరుడు చందోమయుడు అని ప్రసిద్ధియుండనే యున్నది. కావున గరుత్మంతుడు అనగా కర్మ భక్తి ఉపాసనా సేవాదిరూపమైన వేద విజ్ఞానము అని అంతరార్థం. అనూరుడు అనగా భగవంతుని అనుసరించి వుండే ఉపనిషద్భాగం. అనూరుని కొడుకు సంపాతి అనగా ఉపనిషత్ జ్ఞానం వల్ల ఏర్పడిన ఊహించగల దివ్యశక్తి. అందుకే సీత అశోకవనంలో రావణుడు బంధించాడు అని చెప్పగలిగినది.

జటాయువు అనగా కర్మపరమైన వేద విజ్ఞానం అని చెప్పాలి. తమ బలాబలాలు పరీక్షించుకోవడాన్ని జటాయువు, సంపాతీ సూర్యుని మ్రింగడానికి పైకి ఎగిరారు. అనగా సూర్యుడంటే విజ్ఞానరూప ప్రకాశం గల భగవత్స్వరూపము వేదము (జటాయువు) వేదాంతము (సంపాతి) సూర్యుని అనగా పరమాత్మ తత్త్వాన్ని తెలియడాన్ని ప్రయత్నం చేసాయి. అనేది పై దానికి అంతరార్థం. జటాయువును సంపాతి తన రెక్కలు అడ్డుపెట్టి రక్షించాడు అనగా అంతరార్థం. కర్మ ఉపాసనా సేవాది రూపమైన వేద విజ్ఞానం జ్ఞానమార్గం చేత మాత్రమే పరమాత్మను తెలుసుకొనగలవు అని అంతరార్థం. కర్మ ఉపాసనా సేవా మార్గాలు జ్ఞానమార్గం పరిరక్షింపవలసినవే తప్ప అవి స్వయంగా పరబ్రహ్మను దర్శించే శక్తి లేనివి అని అర్థం. సంపాతి రెక్కలు సీత వృత్తాంతం చెప్పిన వెంటనే మొలచినవి అనగా ఉపనిషత్తులు భగవంతున్ని గూర్చి ఎంత చెప్పినప్పటికీ, కేవలం శాస్త్ర జ్ఞానం చాలదని పరమాత్మ గురించి ఉపనిషత్తుల విజ్ఞానం అనుభవజ్ఞానం అయినపుడే పరమాత్మ అనుభవాన్ని వస్తాడని అంతరార్థం.

ఆంజనేయుని జనన వృత్తాంతం : ఆంజనేయుడంటే భగవదన్వేషణాపరమైన బుద్ధితత్త్వంగా చెప్పుకొన్నాం. అనగా సాధన సంపత్తి పరుడై నిత్యానిత్యవస్తువివేకంతో భగవంతుని దర్శించాలి. ముక్తి పొందాలి అని బుద్ధికలవాడు. సీతాన్వేషణలో రావణునిలంకలో సీతయున్నదని సంపాతి తెలిపాక సముద్రం దాటి రావణునిలంకలోనికి ప్రవేశించడానికి ఆంజనేయుడు మాత్రమే సమర్థుడని వానరులంతా ఆంజనేయున్ని స్తుతించుతారు. జాంబవంతుడు ఆంజనేయునికి స్వస్వరూపజ్ఞానాన్ని గుర్తు చేస్తాడు. నీవు పుట్టినప్పుడే సూర్యున్ని మ్రింగాలని ఎగిరినావు. అపుడు ఇంద్రుడు వజ్రాయుధాన్ని నీ మీద ప్రయోగించాడు. ఆ దెబ్బకు నీవు భూమి మీద పడిపోయావు అని చెప్తాడు జాంబవంతుడు. బుద్ధితత్త్వం ఆంజనేయుడని చెప్పుకున్నాం. కనుక బుద్ధి పుట్టిన వెంటనే మాయావరణ ప్రభావం ఇంకా బుద్ధిపై ప్రసరించినపుడు ఆ బుద్ధి సూటిగా భగవత్తత్త్వాన్ని గ్రహించేదిగా యుంటుంది. అందుకే ఆంజనేయుడు పుట్టిన వెంటనే సూర్యున్ని మ్రింగబోయాడు అంటే మాయకు లోబడకుండా భగవత్ జ్ఞానాన్ని గ్రహించాలనుకున్నాడు. సూర్యుడు అంటే భగవంతుడే. గాయత్రి మంత్రంలోను, ఆదిత్య హృదయంలోని సూర్యున్ని భగవంతుడుగానే చెప్పడం జరిగింది. ఇంద్రుడు అనగా సంశయాత్మక మనస్సు అని లోగడ చెప్పుకున్నాం. ఇంద్రుడు వజ్రాయుధంతో కొట్టాడు అనగా సంశయాత్మకమైన మనస్సు అనగా మాయావ్రతమైన మనస్సు (ఇంద్రుడు) మాయావృతం కాని బుద్ధితత్త్వం గల (ఆంజనేయున్ని) మనస్సును దెబ్బతీసి మాయా వృతం చేయడాన్ని చూసింది అన్నదే ఇంద్రుడు వజ్రాయుధంతో ఆంజనేయున్ని కొట్టాడు అన్న దాన్ని అంతరార్థం. **(ఇంకా ఉంది)**

రచన :
పరిపూర్ణబోధాచార్య
గుర్రాల మోహనరావు ఆర్యులు
అధ్యక్షులు, శ్రీ భీంపల్లి గడ్డయ్యార్య
కేంద్ర భక్తసమాజం
విశాఖపట్టణం, సెల్ : 9848482843



నరసాపురం పట్టణ సుందరీకరణే లక్ష్యంగా ముందుకు సాగుతాం: కొత్తపల్లి జానకిరామ్

నరసాపురం, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయంవిలేకరి) : పట్టణ అభివృద్ధి మరియు సుందరీకరణ పనులను వేగవంతం చేసే దిశగా నరసాపురంలో కొత్తపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో 36 మంది కౌన్సిలర్లతో ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి జానకిరామ్ మాట్లాడుతూ, నరసాపురం పట్ట ణాన్ని అన్ని విధాలుగా సుందరీకరించేందుకు చేపడుతున్న ప్రణాళి కలను మీడియాకు వివరించారు. ముఖ్యంగా పవిత్ర కార్తీక మాసాన్ని పురస్క రించుకుని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి మరియు పూజలు నిర్వహించు కోవడానికి అనువుగా నరసాపురం మెయిన్ కాలువను పూర్తిస్థాయిలో శుభ్రం చేయించామని ఆయన పేర్కొన్నారు. రేపు కూడా పారిశుధ్య పనులను మరింత ముమ్మరం చేసి, కార్తీక మాస పూజలకు విచ్చేసే



భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని తుఫాను కారణంగా సీక్షెట్లు చాలా చోట్ల వెలగడం లేదు అందువలన కొత్తగా అన్నిచోట్ల లైట్లు వేస్తున్నామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజల సహకారంతో నరసాపురాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కౌన్సిలర్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

ముమ్మిడివరం పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు !



ముమ్మిడివరం, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి) : ముమ్మిడివరం నగర పంచాయతీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం మరియు వైస్ చైర్ పర్సన్ ఎన్నికకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ మరియు సహాయ ఎన్నికల అధికారి పి. రవివర్మ గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక నగర పంచాయతీ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో ఈ కీలక కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ ఆదేశాల మేరకు, ఈ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.ఎస్. రామ్ గోపాల్ ప్రత్యేక ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. ఇప్పటికే ఎక్స్ అఫీషియో సభ్యులైన ముమ్మిడివరం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజుతో పాటు చైర్ పర్సన్, వార్డు మెంబర్లందరికీ ఫారం-2 నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలుగు అక్షరమాల క్రమంలో చైర్ పర్సన్, వార్డు మెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించి, అనంతరం చేతులెత్తే పద్ధతిలో అత్యధిక మెజారిటీ ఆధారంగా వైస్ చైర్ పర్సన్ ఎన్నికను పూర్తి చేస్తారు. కాగా, ఈ ఎన్నికల నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు తమ సభ్యులకు జారీ చేసే విప్ పత్రాలను ఎన్నికకు ఒక రోజు ముందుగానే సంబంధిత అధికారికి సమర్పించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన సున్నం ఉషారాణి - మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు



జీలుగుమిల్లి నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) ఏకగ్రీవంగా ఎన్నికైన సున్నం ఉషారాణి పదవీ బాధ్యతలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వైసిపి మండల అధ్యక్షులు చందా ప్రసాద్ సీనియర్ వైసీపీ నాయకులు కొల్లూరి రాంబాబు, బోధ శ్రీనివాసరెడ్డి, ఘంటసాల గాంధీ, వైసిపి నాయకులు కార్యకర్తల అభిమానుల సమక్షంలో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సున్నం ఉషారాణితో వైస్ ఎంపీపీ గా ఎన్నికైన వీరంకి నాగలక్ష్మి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన సున్నం ఉషారాణి వీరంకి నాగలక్ష్మి వివిధ పంచాయతీలకు చెందిన ఎంపీటీసీలను మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు పూలదండలు వేసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

జీలుగుమిల్లి మండల పరిషత్ నూతన

అధ్యక్షురాలుగా సున్నం ఉషారాణి



జీలుగుమిల్లి, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ.) ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. తొలుత మండలంలోని 9 మంది ఎంపీటీసీ సభ్యులతో ఆర్.ఓ సురేంద్రబాబు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షురాలిగా సున్నం ఉషారాణి ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకార ప్రక్రియ ముగిసిన వెంటనే, నిబంధనల ప్రకారం ఉప మండలాధ్యక్ష (వైస్ ఎంపీపీ) పదవికి ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో ఎంపీటీసీ సభ్యులంతా కలిసి వీరంకి నాగలక్ష్మి వైస్ ఎంపీపీ గా ఎన్నుకున్నారు. అనంతరం ఆమెతో కూడా ఆర్.ఓ ప్రమాణస్వీకారం చేయించారు. నూతన పాలకవర్గం కొలువుదీరడంతో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మండలంలోని వైసిపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీ సున్నం ఉషారాణి, వైస్ ఎంపీపీ వీరంకి నాగలక్ష్మి కి పూల మాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.





ముమ్మిడివరం ఎంపీపీగా లక్ష్మీ సుజాత ఏకగ్రీవం!

ముమ్మిడివరం, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి): స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నూతన ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకారం మరియు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం కోలాహలంగా జరిగింది. మండలంలోని మొత్తం 12 ఎంపీటీసీ స్థానాలకు గాను గేదెలంక ఏకగ్రీవం కాగా, మిగిలిన 11 స్థానాల్లో 8 టీడీపీ, 3 జనసేన అభ్యర్థులు విజయం సాధించి కూటమి సత్తా చాటారు. ఈ నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో ముమ్మిడివరం ఎంపీపీగా అనాతవరం ఎంపీటీసీ చప్పిడి లక్ష్మీ సుజాత, వైస్ ఎంపీపీగా అయినాపురం-2 ఎంపీటీసీ మట్ట వరలక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లక్ష్మీ సుజాత పేరును సబ్బతి డేవిడ్ రాజు ప్రతిపాదించగా కుచ్చెర్లపాటి చిట్టిరాజు బలపరిచారు; అలాగే వరలక్ష్మీదేవి పేరును చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా గుత్తుల హేమలత బలపరిచారు. ఎన్నికల అధికారి వి. సుబ్బరాజు నూతన సభ్యులు మరియు పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం



చేయించగా, అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు వారికి పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తపేట ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేయనున్న శిరీష, భాస్కరరావు దంపతులకు ఘన సత్కారం



కొత్తపేట, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి): కొత్తపేట మండల పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న చోడపనీడి శిరీష, భాస్కరరావు దంపతులను పలువురు ప్రముఖులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి దంపతులు శిరీష, భాస్కరరావు దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే, మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయనున్న కుడుపూడి గణపతిని సైతం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

కొత్తపేట సర్పంచ్ అభ్యర్థిగా యల్లమెల్లి సందీప్ నామినేషన్



యల్లమెల్లి సందీప్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపిన టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, అనంతకుమారి దంపతులు

కొత్తపేట, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – కూటమి టీడీపీ అభ్యర్థిగా కొత్తపేట గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న యల్లమెల్లి జగన్మోహన్ తనయుడు సందీప్ ఈరోజు కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి దంపతులు యల్లమెల్లి సందీప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ముమ్మిడివరంలో ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ!

ముమ్మిడివరం, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి): మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ముమ్మిడివరం మండలంలోని తాడి తాతారావు కళ్యాణ మండపంలో 197 మంది ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.ఎల్.ఎన్. దీక్షితులు, మండల పరిపాలనా అధికారి ఎం.వి.ఎస్. శేషగిరిరావు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పి.ఎస్.వి.ఆర్. బ్రహ్మానందం, బి. సుజాత, మండల విద్యాశాఖ అధికారి ఆర్. ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని తూ.చ. తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ ఎం.వి. రాంబాబు బ్యాలెట్ బాక్సుల వినియోగం, పోలింగ్ కేంద్రాల్లో



చేపట్టాల్సిన ఏర్పాట్లు మరియు ఎన్నికల విధులపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు.

అమలాపురం మండల పరిషత్ అధ్యక్షుడిగా బొర్రా ఈశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక

- ఉపాధ్యక్షుడిగా కొప్పిశెట్టి రాజీవ్ ఎన్నిక..




అమలాపురం, నవంబర్ 19 (సత్యదీపిక ఉదయం విలేకరి) : అమలాపురం మండల పరిషత్ నూతన అధ్యక్షుడిగా బండారులంక-3 ఎంపీటీసీ సభ్యుడు బొర్రా ఈశ్వరరావు (టీడీపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కామనగురువు-1 ఎంపీటీసీ సభ్యుడు కొప్పిశెట్టి రాజీవ్ (టీడీపీ) ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను రిటర్నింగ్ అధికారి అన్యం రాంబాబు పర్యవేక్షించారు. ఏకగ్రీవ ఎన్నికతో మండల పరిషత్‌లో నూతన పాలకవర్గం కొలువుదీరింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియకు సహకరించిన పత్రికా ప్రతినిధులందరికీ ఆర్వో అన్యం రాంబాబు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

నాగబాబును ఆహ్వానించిన నూతన చైర్మన్ శ్రీధర్



అమలాపురం, **నవంబర్ 19 (సత్యదీపిక ఉదయం విలేకరి) :** జనసేన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబును అమలాపురం నూతన మున్సిపల్ చైర్మన్ నల్లా శ్రీధర్ గురువారం కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 23న అమలాపురంలో నిర్వహించనున్న చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగబాబు నూతన చైర్మన్ శ్రీధర్‌కు అభినందనలు తెలిపి ఆశీస్సులు అందించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అమలాపురం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని శ్రీధర్ తెలిపారు.



అంతర్జాతీయ హోమియోపతి సదస్సుకు డా. బి.ఎస్. మోహన్‌కు ఆహ్వానం



అమలాపురం, నవంబర్ 19 (సత్యదీపిక ఉదయం విలేకరి) : హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో నవంబర్ 21, 22 తేదీల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ హోమియోపతి వైద్య సదస్సు (ఐహెచ్‌సీ-2026)కు అమలాపురానికి చెందిన సీనియర్ హోమియో వైద్యులు, విజయ హోమియో క్లినిక్ నిర్వాహకులు డా. బి.ఎస్. మోహన్‌కు నిర్వాహకుల నుంచి 'కాన్ఫ్లేవ్ ఫ్యాకల్టీ'గా ప్రత్యేక ఆహ్వానం అందింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్, జిమ్స్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో శాస్త్రీయ పరిశోధనలు, ఆధునిక వైద్య విధానాల సమన్వయం అనే అంశంపై ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఐపిహెచ్ ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎస్. మోహన్, 'ఎ విడ్ జర్నీ త్రూ ఎవిడెన్స్ బేస్డ్ క్లినికల్ షార్ట్ కేసెస్' అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు. అలాగే అమలాపురానికి చెందిన యువ వైద్యులు డా. విస్సా దయానిధి కూడా మరో పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు. అంతర్జాతీయ స్థాయి సదస్సుకు ఆహ్వానం అందడం పట్ల వైద్య వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

కాట్రేనికోనలో ఎన్నికల కోడ్ బేఖాతరు!



కాట్రేనికోన, నవంబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లో ఉన్నప్పటికీ, కాట్రేనికోన గ్రామపంచాయతీ పరిధిలోని గేట్ సెంటర్ బస్టాండ్ వద్ద ఉన్న బాలయోగి విగ్రహానికి ఇప్పటికీ ముసుగు వేయకపోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లోని రాజకీయ నాయకుల విగ్రహాలు, ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాల్సి ఉన్నా, స్థానిక అధికారులు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ నిబంధనలను గాలికొదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాట్రేనికోన ఎంపీడీవో గానీ, గ్రామపంచాయతీ సిబ్బంది గానీ పట్టించుకోకపోవడంతో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలవుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల ఓటర్లు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, ఎన్నికల నిష్పక్షపాతత దెబ్బతింటుందని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎన్నికల అధికారి అయిన కోనసీమ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుని, తక్షణమే విగ్రహానికి ముసుగు వేయించి ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని కాట్రేనికోన మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు

అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు



అనకాపల్లి, నవంబర్ 19 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – అనకాపల్లి పట్టణంలో జరగనున్న జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ అత్యంత సామరస్యంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరఫున అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) తో పాటు 30 పోలీస్ యాక్ట్ మరియు 144 సిఆర్ పీసీ సెక్షన్ అమల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు పాత్రికేయులు ఈ క్రింది నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు:144 సెక్షన్ అమలు: జడ్పీ కార్యాలయం మరియు దాని పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించడం జరిగింది. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, జడ్పీ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఎవరూ గుమి గూడి ఉండరాదు. జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకునే ఓటు హక్కు కలిగిన సభ్యులను (జడ్పీటీ సీలను) మాత్రమే జడ్పీ కార్యా లయం లోపలికి అనుమతించడం జరుగుతుంది. ఇతరులకు లోప లికి ప్రవేశం లేదు. సభ్యుల వాహనాల పార్కింగ్:ఎన్నికలకు హాజరయ్యే జడ్పీటీసీ సభ్యుల వాహనాల పార్కింగ్ కోసం ఎన్టీఆర్ గ్రౌండ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. పాత్రికేయుల వాహనాల పార్కింగ్: సమాచార పౌర సంబంధాల శాఖ (ఐడిపిఆర్) అధికారులు మరియు పాత్రికేయుల (మీడియా) వాహనాల పార్కింగ్ కోసం జీవీఎంసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లు చేయడం జరిగింది.ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పట్టణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

గ్రంథాలయ వారోత్సవాలలోముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి



నర్సాపురం నవంబర్ 19 సత్యదీపిక ఉదయం విలేఖరి – పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రథమ శ్రేణి గ్రంథాలయం నరసాపురంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆరో రోజు మాజీ మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని జరిపే మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఎంతో ధైర్య సాహసాలు కలిగిన మహిళ అని అందుకే ఆవిడని ఉక్కు మహిళ అని సంభోధిస్తారని కొనియాడారు. ప్రతి మహిళ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తెరగాలని , చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాటల పోటీ మరియు మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి జోగారత్నం, ఆరేటి అమ్మాజి, న్యాయవాది సంతోషి కుమారి, నళినీ బాబూరావు, ఆత్మారిరమ, కొప్పర్తి శిరీష, రంగినీడి భరణి, సలాది మణికర్ణిక, మేడిచెర్ల వాణి తదితరులు పాల్గొన్నారు.





జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/26/A4267

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

వ్యవసాయానికి అండగా.. సుభిక్ష తెలంగాణ దిశగా!

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సత్యదీపిక ఉదయం :

సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనేదే తమ లక్ష్యమని చెప్పారు.వ్యవసాయ రంగంలో బహుముఖ సేవలు అందించిన



ప్రముఖులకు 'ఇందిరా గాంధీ కృషి రత్న' పురస్కారాలను ముఖ్యమంత్రి గురువారం తన నివాసంలో అందజేశారు. వ్యవసాయ రంగానికి సేవలు అందించిన శాస్త్రవేత్తలు, పాత్రికేయులు, రైతులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఈ అవార్డులకు ఎంపిక చేసింది.అవార్డులకు ఎంపికైన డాక్టర్ ఎం.సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి.శిఖామణి (వ్యవసాయ శాస్త్రవేత్తలు), ఆర్. దిలీప్ రెడ్డి (పాత్రికేయుడు), లోనావత్ శాంతా బాయి (గిరిజన రైతు), కె.లావణ్య (సేంద్రియ రైతు)ను ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలను ముఖ్యమంత్రి చేతులమీదుగా అందుకున్నారు.ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ వ్యవసాయభివృద్ధికి అందించిన చేయూత, ఆ కాలంలో సాగు రంగంలో చోటు చేసుకున్న అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండ రెడ్డి , కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, ఎం. భవాని రెడ్డితో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి!



-దేశ ప్రగతికి తెలంగాణ తనవంతు కృషి చేస్తుంది: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ బ్యూరో, సత్యదీపిక ఉదయం :

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో దేశం ప్రగతి సాధించడానికి తనవంతు కర్తవ్యంగా తెలంగాణ కూడా తోడ్పాటును అందిస్తుందని స్పష్టం చేశారు.హైదరాబాద్ హైటెక్స్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సును ముఖ్యమంత్రి , కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ , రఘునందన్ రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ భద్రత, జాతీయ ప్రాధాన్యతలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమం వంటి విషయాల్లో రాజకీయాలకు తావు లేకుండా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేసి మిగిలిన సమయం దేశాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.తెలంగాణలో చేపట్టాల్సిన రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే అనేక సందర్భాల్లో అందించామని గుర్తుచేస్తూ వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. "వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సైతం స్పష్టమైన విధానాలతో ముందుకు వెళుతోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ తనవంతుగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నాం.

మిగితా... 8లో

భూ వివాదాలకు చెక్..

సమగ్ర భూ సర్వేతో శాశ్వత పరిష్కారం!

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం



జిల్లాలో చేపడుతున్న సమగ్ర భూ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన రికార్డులు రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సులలో భాగంగా గురువారం భీమిని మండలం రాజారాం గ్రామంలో నిర్వహించిన సదస్సుకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసీల్దార్ బికర్ణదాస్, కన్నెపల్లి మండలం నాగపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు సబ్ కలెక్టర్, మండల తహసీల్దార్ రామచందర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల కొలతలలో వ్యత్యాసాలు, సర్వే నంబర్లలో గందరగోళం, భూముల హద్దుల విషయంలో రైతుల మధ్య తలెత్తుతున్న వివాదాలు, ఒకరి భూమిలోకి మరొకరు ఆక్రమణలు జరగడం వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే చేపట్టిందని తెలిపారు. గతంలో భూముల కొలతలు, పట్టా రికార్డులు, వాస్తవ సాగులో ఉన్న భూముల విస్తీర్ణం మధ్య వ్యత్యాసాలు ఉండటంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సర్వే ద్వారా వాస్తవ పరిస్థితులను గుర్తించి పారదర్శకమైన భూ రికార్డులు రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

మిగితా..8లో

సిద్దిపేట అభివృద్ధికి రూ.544 కోట్ల వరాలు!

- ఇందిరమ్మ బీమాతో కుటుంబాలకు భరోసా.. ఆడబిడ్డలకు చీరల కానుక!
- సంక్షేమం.. అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన -- ప్రగతి బాట!
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

సిద్దిపేట జిల్లాలో రూ. 544.11 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు గురువారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేసి మరికొన్ని పనులను ప్రారంభించారు.మాజీ ప్రధానమంత్రి



స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి రోజున ప్రజాపాలన - ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు.ముఖ్యమంత్రి ప్రజలతో కలిసి ముస్తాబాద్ చౌరస్తా నుంచి 2 కి.మీ మేర పాదయాత్రగా సభా వేదిక వద్దకు చేరుకున్నారు.

10

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

అమలుకు పకడ్బందీ చర్యలు

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందించడమే లక్ష్యం
- ప్రత్యేక గ్రీవెన్స్ కాల్ సెంటర్ ఏర్పాటు

అదిలాబాద్ ప్రతినిధి,నవంబర్ 19,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని



జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఈ నెల 20 నుంచి జిల్లా లో ప్రారంభం కానున్న నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నమోదు ప్రక్రియలో లబ్ధిదారులకు ఎదురయ్యే సందేహాలు, అభ్యంతరాలు, సమస్యల పరిష్కారానికి జెడ్పీ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమస్యలు ఎదురైన అర్హులైన కుటుంబాలు క్రింది నంబర్లను సంప్రదించాలని సూచించారు.గ్రీవెన్స్ కాల్ సెంటర్ నంబర్లు:
ఇ. వెంకటేశ్వర్లు-- 9951935312,శశిధర్ రాజు -- 8247013660,యోగేష్ -- 9441485893

అర్హులైన ప్రతి కుటుంబాన్ని పథకంలో నమోదు చేయడంతో పాటు, కుటుంబ వివరాలు, వయస్సు, నామినీ వివరాల సేకరణ, డేటా పరిశీలనను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ ఒక్క అర్హత కుటుంబం ప్రభుత్వ పథకం ప్రయోజనానికి దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.

గోదావరి పుష్కరాల పనులను

సమన్వయంతో వేగవంతం చేయాలి

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

గోదావరి నది పుష్కరాల నిర్వహణకు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని



సూచించారు.గురువారం బాసర ఆలయ ఈఓ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుష్కరాల కోసం చేపట్టిన పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖాధిపతి తమ పరిధిలోని పనులను నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి - పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి - బాసర ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గోదావరి నదిలో ప్రస్తుత నీటిమట్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మిగితా. 9లో

ధాన్యం సేకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్స్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి కరుణాకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులతో సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పి సి ఎస్ ఎ పి లో పొందుపరిచిన మొత్తం 16 ప్రశ్నలకు అనుగుణంగా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడంతో పాటు, కొనుగోలు కేంద్రాలు ఎల్-3 స్థాయి ధ్రువీకరణ సాధించేలా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియతో పాటు రైతులకు చెల్లింపులు సైతం ఎలాంటి జాప్యం లేకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఏక్యూ నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ప్రతి స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. ధాన్యం కొనుగోళు , గన్నీ సంచుల నిల్వలు, రవాణా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యం సేకరణ నుంచి రవాణా, చెల్లింపుల వరకు ప్రతి అంశంలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, ఏవైనా అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకల నిర్వహణపై జిల్లా అధికారుల సమీక్ష

నిర్మల్ ప్రతినిధి, , నవంబర్19, సత్యదీపిక ఉదయం :

ఉక్కు మనిషి, స్వాతంత్ర భారత తొలి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని,



కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఏడాది పొడవునా నిర్వహించాల్సిన వివిధ కార్యక్రమాలపై నిర్మల్ జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) రాథోడ్ రమేష్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తితో ప్రజల్లో జాతీయ సమైక్యత, సమగ్రతలను పెంపొందించేలా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించాలని అధికారులు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ సమావేశంలో డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణ లక్ష్యాల సాధనలో మంచిర్యాల జిల్లాకు 'సురక్షిత జిల్లా' గుర్తింపు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,నవంబర్ 19, సత్యదీపిక ఉదయం :

జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 95:95:95 లక్ష్యాలను విజయవంతంగా సాధించిన మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 20 సురక్షిత జిల్లాల జాబితాలో స్థానం సంపాదించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారుల బృందం కలెక్టర్ ను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చూపిన అంకితభావం, సమర్థవంతమైన



నాయకత్వం, వివిధ శాఖల మధ్య సమన్వయం, అందించిన సహకారంతో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, దిశ బృందం, వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు, చికిత్స సేవలు, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమష్టిగా కృషితో నిర్దేశిత లక్ష్యాలను సాధించగలిగామని తెలిపారు. హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతం చేయడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం, ప్రజలలో అపోహలను తొలగించి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మంచిర్యాల జిల్లాను సురక్షిత జిల్లాగా కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి ఎ సి ఎ సి ఎస్ జాయింట్ డైరెక్టర్ (ప్రివెన్షన్) కె.ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, హెచ్ఐవి/ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సుధాకర్ నాయక్, దిశ సిపిఎం నీలిమ, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సిఎస్ఓ రాజేష్, డీఎండీఓ సంతోష్, అధికారులు, మంచిర్యాల సంపూర్ణ సురక్ష కేంద్రం బృందం సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి!

దేశ ప్రగతికి తెలంగాణ తనవంతు కృషి చేస్తుంది: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

కేంద్రం కూడా తనవంతుగా రాష్ట్రానికి సహకారం అందించాలని అన్నారు.అందుకోసం తెలంగాణను మూడు జోన్లుగా విభజన చేసి లక్ష్యాలను నిర్దేశించాం. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి భాగాన్ని సర్వీస్ సెక్టార్‌గా, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య భాగం తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి రాష్ట్ర సరిహద్దు ప్రాంతం వరకు వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తున్నాం,ఆయా రంగాలు అభివృద్ధి సాధించడానికి రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు పటిష్టమైన రోడ్ నెట్‌వర్క్ ఉండాలని, ప్రధానంగా నగరాలు, గ్రామాలతో పాటు పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేస్తూ



రోడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం ద్వారా కనెక్టివిటీ, మొబిలిటీ పెరుగుతాయని, తద్వారా వ్యాపార, వాణిజ్య రంగాలు వృద్ధి సాధిస్తాయని అన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో రోడ్లు మాత్రమే కాకుండా హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో కూడా తెలంగాణ ఎన్నో కీలకమైన చర్యలు చేపట్టింది. హెల్త్ కేర్ ప్రాధాన్యత దృష్ట్యా పురాతన ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని అత్యంత అధునాతన వసతులతో నిర్మిస్తున్నాం. అలాగే రాష్ట్రంలోని టిమ్స్ ఆస్పత్రులు, వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు మొత్తంగా 8 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రులను నిర్మిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌కు హైదరాబాద్ వేదిక కావడం గర్వకారణంగా ఉందని చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో భాగస్వాములు కావాలని సదస్సుకు హాజరైన ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆహ్వానం పలికారు. ఈ సదస్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఐఆర్‌సీ అధ్యక్షుడు లక్ష్మి కాంత పది, ఇతర కార్యవర్గ సభ్యులు, కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు, ఆయా సంస్థలకు చెందిన నిపుణులు హాజరయ్యారు.

భూ వివాదాలకు చెక్.. సమగ్ర భూ సర్వేతో శాశ్వత పరిష్కారం! - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

సర్వే ప్రక్రియలో భాగంగా రైతులకు జెండాలను అందజేయడం జరుగుతుందని, సంబంధిత భూముల సర్వే తేదీకి రెండు రోజుల ముందుగానే రైతులు తమ భూముల 4 వైపులా జెండాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో భూములను కొలతలు వేసి, ఖచ్చితమైన హద్దులు గుర్తించి డిజిటల్ మ్యాపులను రూపొందిస్తారని తెలిపారు. భూములకు సంబంధించిన కో-ఆర్డినేట్స్ ఆధారంగా భవిష్యత్తులో ఎప్పుడైనా భూముల హద్దులను గుర్తించే అవకాశం ఉంటుందని, తద్వారా భూ ఆక్రమణలు,





హద్దుల వివాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి విస్తీర్ణం, అందులో ఉన్న పట్టాదారులు, వారి భూముల వివరాలను అనుసంధానం చేసి సమగ్ర మ్యాపులను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో భూముల కొనుగోలు, అమ్మకాలు, వారసత్వ బదిలీలు జరిగినప్పుడు మ్యాపులలో సంబంధిత మార్పులు నమోదు అవుతాయని, తద్వారా భూ రికార్డులలో పారదర్శకత పెరుగుతుందని వివరించారు. సర్వేలో భాగంగా ప్రభుత్వ భూములు, పట్టా భూములు, లావుని పట్టా భూములకు సంబంధించి వాస్తవ విస్తీర్ణాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లావుని పట్టా భూములకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల వాస్తవ స్థితిని పరిశీలించి, నిబంధనల ప్రకారం రికార్డులలో మార్పులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా భూములలో కొంతమందికి రికార్డుల ప్రకారం ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ, మరికొంత మందికి తక్కువ భూమి ఉన్నట్లు గుర్తించిన సందర్భాలలో సంబంధిత రైతులకు వివరాలతో కూడిన జాబితా అందజేస్తామని తెలిపారు. రైతులు పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు అవకాశం కల్పిస్తామని,అంగీకారం కుదరని పక్షంలో నిబంధనల ప్రకారం వాస్తవ పరిస్థితుల దృష్ట్యా పట్టా హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య వారసత్వ వివాదాలు, సంతకాల సమస్యలు వంటి సివిల్‌వివాదాలు సంబంధితన్యాయస్థానాల పరిధిలో పరిష్కరించు కోవలసి ఉంటుందని తెలిపారు.జిల్లాలోని 12 గ్రామాలలో భూ సర్వే ప్రక్రియ పూర్తయిందని, దాదాపు 90 నుంచి 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉందని, సుమారు 1 వేయి ఎకరాల విస్తీర్ణం ఉన్న గ్రామంలో సర్వే ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం గ్రామంలో రైతుల సమక్షంలో భూముల విస్తీర్ణం వివరాలను వెల్లడించి, వారి సంతకాలు తీసుకోవడంతో పాటు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. రైతులందరూ సమగ్ర భూ సర్వే ప్రాముఖ్యతను గుర్తించి, తమ భూములకు సంబంధించిన హద్దులను సక్రమంగా గుర్తించేందుకు అధికారులకు సహకరించాలని,తద్వారా ప్రతి ఒక్కరికీ న్యాయబద్ధంగా భూ హక్కులు కల్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.భీమిని మండలం రాజారాం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకుహాజరయ్యేలా పర్యవేక్షించాలని వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి అభినందనలు

బెల్లంపల్లి,సత్యదీపిక ఉదయం



నీట్ పరీక్షలో డాక్టర్ సీటు (మెడికల్) సాధించిన బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన కొండపల్లి నర్సయ్య లావణ్య దంపతుల కూతురు అనున్య ను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి, మున్సిపల్ ఛైర్ పర్సన్ దావా స్వాతి రమేష్, బెల్లంపల్లి పట్టణ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మెరుగు ప్రభాకర్, ఏ ఐ టి యూ సి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఏరియా నాయకులు చిప్ప నర్సయ్య, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ వర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగందుల వెంకటేష్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ ఎన్ ఎస్ యు ఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిలుముల సాయి కుమార్ ఎన్ఎస్ యుఐ బెల్లంపల్లి మండల అధ్యక్షుడు అన్నవేణి రాజలింగు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లి దండ్రులు, పలువురు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు, కుల పెద్దలు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక - మండల అధ్యక్షుడిగా బి.దేవదాసు, ప్రధాన కార్యదర్శిగా కే. ఖగపతి ఎంపిక

తాండూరు, సత్యదీపిక ఉదయం :

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) తాండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం టీఎస్‌యూటీఎఫ్ తాండూరు మండల మహాసభలను నిర్వహించారు.ఈ మహాసభల్లో ఉపాధ్యాయ సంఘం భవిష్యత్ కార్యాచరణ, ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగ అభివృద్ధి, సంఘం బలోపేతం వంటి అంశాలపై చర్చించిన అనంతరం నూతన మండల కమిటీ ఎన్నిక చేపట్టారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా బి దేవదాసు, మండల ప్రధాన కార్యదర్శిగా కే. ఖగపతి ,ఉపాధ్యక్షుడు జి సంపత్, ఉపాధ్యాక్షురాలు పి. నాగ చంద్రిక, కోశాధికారి సురేష్ బాబు లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ ఎన్నికతో మండలంలో ఉపాధ్యాయ సంఘం కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు అవకాశం ఏర్పడింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి కోసం సంఘం తరపున కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు నూతనంగా ఎన్నికైన సబ్యులకు పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి సూచికల్లో జిల్లా ర్యాంకును ప్రతి వారం మెరుగుపరిచేలా పీహెచ్‌సీ, ప్రోగ్రాం వారీగా ప్రగతి సాధించాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సుమారు 60 శాతంగా ఉన్నాయని, వీటిని మరింత పెంచాలని స్పష్టం చేశారు. గర్భిణుల నమోదు మొదటి త్రైమాసికంలోనే జరిగేలా చూడాలని, రెండో, మూడో త్రైమాసికాల్లో నమోదు కావడానికి గల కారణాలను నెలవారీగా విశ్లేషించాలని, హైరిస్క్



గర్భిణులను సకాలంలో గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తీవ్ర రక్తహీనత ఉన్నవారికి ఎఫ్‌సీఎం ఇంజక్షన్లు ఇవ్వడం కొనసాగించాలని, 180 ఐఎఫ్ఏ మాత్రల పంపిణీ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లోని గర్భిణులను కేవలం వర్షాకాలంలోనే కాకుండా ఏడాది పొడవునా ముందస్తుగా బర్త్ వెయిటింగ్ రూమ్‌లకు తరలించాలని సూచించారు. రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూలో చికిత్స అనంతరం కోలుకుని డిశ్చార్జ్ అయ్యే శిశువుల శాతాన్ని కనీసం 90 శాతానికి పెంచాలని ఆదేశించారు. రిమ్స్ క్రిటికల్ కేర్ విభాగంలోనూ గేట్‌పాస్ విధానం అమలు చేసి, రోగుల సహాయకుల కోసం వెయిటింగ్ ఏరియాలో కుర్చీలు, ఫ్యాన్లు, మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాల వివరాలను ఎప్పటికప్పుడు 'యూ-విన్' పోర్టల్‌లో వంద శాతం నమోదు చేయాలన్నారు. ఆర్బీఎస్కే బృందాలు పాఠశాలల్లో నిర్వహించే పరీక్షల్లో వ్యాధులు గుర్తించిన పిల్లల వివరాలను హెల్త్‌కార్డుల్లో నమోదు చేసి, రిమ్స్‌కు రిఫర్ చేసిన తర్వాత వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం ఫాలోఅప్ చేయాలని స్పష్టం చేశారు. 30 ఏళ్ల దాటిన వారందరికీ ఎన్సీడీ స్క్రీనింగ్ వంద శాతం పూర్తి చేసి, చికిత్స పొందుతున్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పీవీటీజీ గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా 13 పీఎం జన్‌మన్ వాహనాలను సమర్థంగా వినియోగించుకోవాలని, వైద్యాధికారులు స్వయంగా ఆయా గ్రామాలకు వెళ్లి గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే టీబీ, లెప్రసీ, ఎయిడ్స్, పీసీపీఎన్‌డీటీ తదితర కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, డీఎంహెచ్ఓ సాధన, రిమ్స్ పర్యవేక్షకులు వెంకట్, బోథ్, ఉట్నూర్, నార్నూర్ సీహెచ్‌సీల సూపరింటెండెంట్లు, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గోదావరి పుష్కరాల పనులను సమన్వయంతో వేగవంతం చేయాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి- పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి- బాసర ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

మొదటి పేజీ తరువాయి....

వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఫొటోల రూపంలో పంపించాలని ఆదేశించారు. పనులకు సంబంధించి అవసరమైన అనుమతులు, ప్రభుత్వపరమైన నిర్ణయాలు పెండింగ్‌లో ఉంటే వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఆలయ నిర్మాణ పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పుష్కరాల



సందర్భంగా వచ్చే ప్రముఖుల వసతి కోసం చేపడుతున్న భవన నిర్మాణ పనులపైనా పలు సూచనలు చేశారు.అనంతరం బాసరలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలకు అనువైన ప్రభుత్వ భూములను పరిశీలించారు. పరిసరాల్లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి 42వ వార్షిక బ్రహ్మోత్సవాలు

- నవంబర్ 20 నుండి 25 వరకు ఆరు రోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు - నవంబర్ 21న శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం - నవంబర్ 24న పురవీధులలో కన్నులపండువగా రథోత్సవం

ఖానాపూర్, నవంబర్ 19, సత్య దీపిక ఉదయం.

ఖానాపూర్ పట్టణంలోని పద్మావతీ నగర్‌లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 42వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 శుక్రవారం నుండి 25వ తేదీ



బుధవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి రమేష్ గురువారం తెలిపారు. ఉత్సవాలను



పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని, రాజగోపురాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. యజ్ఞాచార్యులు శ్రీ చక్రపాణి వాసుదేవాచార్యులు, డాక్టర్ శ్రీచక్రపాణి నరసింహమూర్తి, అర్చకులు శ్రీ నిమ్మగడ్డ సందీప్ శర్మల పర్యవేక్షణలో వేదమంత్రోచ్చారణల మధ్య ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు జరగనున్నాయని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 20వ తేదీ శుక్రవారం సాయంత్రం 6:00 గంటల నుండి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురారోపణం, కులదేవతా స్థాపన, హారతి, తీర్థప్రసాద వితరణ, 21వ తేదీ శనివారం ఉదయం ప్రాతఃకాల పూజలు, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం. ఉదయం 11:00 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం, తదుపరి భక్తులకు భారీ అన్నప్రసాద వితరణ, 22వ తేదీ ఆదివారం శ్రీ మహాలక్ష్మీ యాగం, సుదర్శన యాగం, యజ్ఞం, ఆలయ బలిహరణం, సాయంత్రం హవన బలిహరణాదులు. 23వ సోమవారం ఉదయం 11:00 గంటలకు ముత్తైదువులకు సామూహిక కుంకుమార్చనలు, సాయంత్రం 6:00 గంటలకు ముత్తైదువులచే దీపారాధన, 24వ తేదీ మంగళవారం ఉదయం హవన బలిహరణాదులు; సాయంత్రం 6:00 గంటలకు రథయాగం, రథబలి, ఆకాశదీపం, లడ్డు లక్కీ డ్రా మరియు పట్టణ పురవీధులలో శ్రీ స్వామి వారి రథోత్సవం (జాతర). 25వ తేదీ బుధవారం ఉదయం యజ్ఞపూర్ణాహుతి, సాయంత్రం నాగవెల్లి, ఏకాంతోత్సవం, మహదాశీర్వచనంతో ఉత్సవాల ముగింపు జరుగునని తెలిపారు.పట్టణ మరియు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి రమేష్, కోశాధికారి ఉషకోల సుధాకర్, ఉపాధ్యక్షులు తుమ్మనపెల్లి లక్ష్మణ్, లింగాల రాము, సంయుక్త కార్యదర్శి నడిమెట్ల రమేష్, సభ్యులు లింగాల లక్ష్మణ్, రామ్ చిన్న భీమన్న, వెన్నం అంజయ్య తదితరులు కోరారు.

దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ

... నేరాల నియంత్రణలో నిర్లక్ష్యం వహించరాదు

... విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

... మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

పోలీసులు విధుల నిర్వహణలో,నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ సూచించారు.గురువారం దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి,స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది విధుల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ గంగారాంను కేసుల ఆన్‌లైన్ నమోదు,ఐటీటీ ఎస్ఓ కేసులు,ఈ-సాక్ష్య, ఈ-సమన్ల అమలు,



దర్యాప్తులో ఉన్న (UI) కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, నేరాల నియంత్రణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు,నస్పెక్ట్ షీట్ కలిగిన వ్యక్తులు,ఇతర నేర చరిత్ర ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ,వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ మేనేజ్‌మెంట్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, స్టేషన్‌లో విధులు నిర్వహించే ప్రతి అధికారి,సిబ్బంది సీసీటీఎన్ఎస్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు, వ్యాపారులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించి, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని డీసీపీ ఎ.భాస్కర్ సూచించారు.

బెల్లంపల్లి నియోజకవర్గంలో 2,929 మందికి చేయూత పెన్షన్లుమంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి, నవంబర్ 18, సత్య దీపిక ఉదయం:

పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంపు బస్తీలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 2,929 మంది లబ్ధిదారులకు మంజూరైన చేయూత పెన్షన్ల పత్రాలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి, మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రాగం శెట్టి సతీష్, సీనియర్ నాయకులు మత్తమారి సూరిబాబు, చిలుముల శంకర్, డీఆర్‌డీఓ కిషన్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.




జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో అధ్యయనానికి మస్కాపూర్ హెచ్ఎం పర్యటన

- బెంగళూరు ఐఐఎస్సీ, మైసూరు ఆర్ఐఈలలో ప్రత్యేక శిక్షణ..- మస్కాపూర్ పాఠశాల కీర్తిని జాతీయ స్థాయిలో చాటిన ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్

ఖానాపూర్, సత్య దీపిక ఉదయం.

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మస్కాపూర్ ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక విద్యా, పరిశోధనా సంస్థల్లో మూడు రోజుల విద్యా అధ్యయన పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన పీఎంశ్రీ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ నెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, మైసూరు నగరాల్లో ఈ విద్యా పర్యటన జరిగింది.పర్యటనలో భాగంగా భారతదేశంలోనే అగ్రగామి సంస్థ ఐన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ను సందర్శించినట్లు ఆయన తెలిపారు. అక్కడి ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఫిజికల్ సైన్సెస్ విభాగాలు, ఆధునిక పరిశోధనా కేంద్రాలు, సైన్స్ ల్యాబ్‌లతో పాటు చారిత్రాత్మక జె.ఆర్.డి. టాటా మెమోరియల్ లైబ్రరీని పరిశీలించారు. పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధనా ఆసక్తిని పెంపొందించే విధానాలపై నిపుణులతో



చర్చించారు. మైసూరు లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (RIE) ని సందర్శించి, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాల పెంపుదల (Capacity Building), నూతన జాతీయ విద్యా విధానం (NEP-2020) అమలు, మరియు పాఠశాల నాయకత్వ లక్షణాలపై జరిగిన ప్రత్యేక సదస్సులు, శిక్షణా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. మైసూరులోని పీఎంశ్రీ డెమోనిస్ట్రేషన్ పాఠశాలలో నిర్వహించిన ప్రయోగాత్మక బోధనలో భాగంగా ఆయన స్వయంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం బోధించారు. డిజిటల్ స్మార్ట్ బోర్డును (Interactive Flat Panel) వినియోగిస్తూ గణిత శాస్త్రంలోని నిరూపక జ్యామితి అంశాలను అత్యంత సులభతరంగా, ఆసక్తికరంగా వివరించారు. ఆయన బోధనా శైలికి, విద్యార్థులతో మమేకమై ప్రశ్నలు అడుగుతూ పాఠం చెప్పిన తీరుకు తరగతి గదిలోని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా స్పందించారు. తోటి ప్రధానోపాధ్యాయులు, ఆర్ఐఈ అధ్యాపకులు ఆయన బోధనా నైపుణ్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో నేర్చుకున్న ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ సాంకేతికత, ప్రయోగాత్మక విద్యా విధానాలను మస్కాపూర్ పీఎంశ్రీ పాఠశాలలో అమలు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు అని తెలిపారు.తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ స్థాయి వేదికపై ఆదర్శ బోధన చేసి, పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపజేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ (SMC) సభ్యులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టులో టీఎన్‌టీయూసీ గేట్ మీటింగ్

- కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం - టీఎన్‌టీయూసీలో భారీగా చేరికలు

బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియాలోని శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టులో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ అనుబంధ టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. నాయకుల ప్రసంగాలకు స్పందించిన పలువురు కార్మికులు భారీ సంఖ్యలో టీఎన్‌టీయూసీలో చేరారు. నూతనంగా చేరిన కార్మికులకు నాయకులు కండువాలు కప్పి సాదరంగా యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టు కార్మికుల సమక్షంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఎస్ సి ఎల్ యు) జనరల్ సెక్రెటరీ మణిరాంసింగ్ ఆధ్వర్యంలో నూతన ఫిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిట్ కార్యదర్శిగా గడమల్ల శంకర్, సహాయ కార్యదర్శులుగా హరీష్, పి. శ్రావణ్,



జనరల్ షిఫ్ట్ కార్యదర్శులుగా హరిబాబు, పి. నరేష్, ఏ రిలే ఇన్‌చార్జిగా ఉట్నూరు శ్రీనివాస్,విరిలే ఇన్‌చార్జిగా మిట్టపల్లి సదానందం,సిరిలే ఇన్‌చార్జిగా పి. నాగేష్‌లను కార్మికుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతిఖని గనిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకుండా సింగరేణియాజమాన్యమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. భూగర్భ గనుల్లో ఎస్‌డీఎల్ యంత్రాలను ప్రవేశపెట్టి బొగ్గు ఉత్పత్తిని పెంచాలని కోరారు. కార్మికులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో అనివార్య కారణాలతో విధులకు హాజరుకాక డిస్మిస్‌కు గురైన కార్మికులను ఎలాంటి షరతులు విధించకుండా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.గనిలో పనిముట్ల కొరతను నివారించి, కార్మికులకు నాణ్యమైన బూట్లు, యూనిఫాంలు,హెల్మెట్లు అందించాలని, భూగర్భ గనుల్లో గాలి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గని మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ టీ.మణిరాంసింగ్, ఎస్‌సీఎల్‌యూ ఉపాధ్యక్షులు నారాయణ, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఓ. జీవరత్నం,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లయ్య, బెల్లంపల్లి ఏరియా ఆర్గనైజర్ పోశం, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జె దుర్గయ్య, ఎండీ అన్వర్ తదితర యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినులకు ఎమ్మెల్యే బహుమతుల ప్రదానం

బెల్లంపల్లి, నవంబర్ 19, సత్య దీపిక ఉదయం:

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు)లో ఇటీవల నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేసే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్య అతిథిగా హాజరై విజేత విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనల పట్ల ఆసక్తి చూపుతూ తమలోని సృజనాత్మకతను వెలికితీయాలని అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందిస్తూ, వారి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాన భాండాగారాలు గ్రంధాలయాలు

పండిత పామరులను రంజింపచేస్తూ
ఆత్మ విశ్వాసాన్ని నింపే విజ్ఞాన సమాహారం
అజ్ఞాన తిమిరాలను తొలగించే
దివ్య కాంతుల జ్యోతిర్మయం గ్రంధాలయం
విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పాటునందించే
నిలువెత్తు నిదర్శనమైన జ్ఞాన భాండాగారం
మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ
శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించేది పుస్తకం
మహోనీయుల గొప్పతనాన్ని తెలుపుతూ
తరతరాల వారసత్వానికి తలమానికం
ఆరోగ్య సూత్రాలతో ఆరోగ్యంగా పరిరక్షిస్తూ
మానవజాతి మనుగడను కాపాడే మూలాధారం పుస్తకం
జాతిని కీర్తించే ప్రతిభను కలిగిస్తూ
ఉన్నత వ్యక్తిగా బ్రతికేటట్టు చేసే వెలుగు పుస్తకం
ఒంటరి తనాన్ని చేధించి మేధస్సును పెంపొందిస్తూ
భావితరాలకు ఊతాన్నందిస్తున్న పుస్తక సంగ్రహాలయం
నిరుద్యోగ విద్యా వంతులకు కల్పతరువులు
దిశ దశ నిర్దేశాల ధృవతారలు
వెలుగు రేఖలు ప్రసరించు పఠన వేదికలు
స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన విప్లవాజ్ఞులు



కృష్ణమూర్తి గౌడు
తెలుగు భాషోపాధ్యాయుడు,
ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల
కరీంనగర్.
9912328949
9059674541

సిద్దిపేట అభివృద్ధికి రూ.544 కోట్ల వరాలు!

- ఇందిరమ్మ బీమాతో కుటుంబాలకు భరోసా.. ఆడబిడ్డలకు చీరల కానుక! - సంక్షేమం.. అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన -- ప్రగతి బాట!- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



మొదటి పేజీ తరువాయి..

మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అనందరం దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో ఒక్కోచోట రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం.జిల్లాలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 15.44 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం.రూ. 13.50 కోట్లతో ఆరు తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణం.చిన్నకోడూరు మండలంలో రూ. 7.50 కోట్లతో, దౌల్తాబాద్ మండలంలో రూ. 7.80 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం.జనగామ నియోజకవర్గంలో రూ. 6.89 కోట్లతో మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణపు పనులకు శంకుస్థాపనలు చేశారు.అదేవిధంగా సిద్ధిపేట జిల్లాలో రూ. 54.67 కోట్లతో నిర్మించిన 14 విద్యుత్ సబ్ స్టేషన్లు.కొమురవెల్లి మల్లన్న ఆలయంలో రూ.



14.35 కోట్లతో నిర్మించిన వసతి సత్రం, రూ. 12 కోట్లతో నిర్మించిన క్యూ కాంప్లెక్స్,రూ. 6.50 కోట్లతో నిర్మించిన 53 గ్రామ మహిళా సంఘాల భవనాలు,రాయపోల్ మండలంలో రూ. 3.87 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనం,గజ్వేల్‌లో రూ. 1.59 కోట్లతో నిర్మించిన విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయాలకు ప్రారంభోత్సవాలు చేశారు.అనందరం రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలను రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 నుంచి పంపిణీ చేయనున్నట్టు ప్రకటించారు.మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి రోజున ప్రజా పాలన -- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సిద్దిపేట శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన మదన్ మోహన్ తొలి తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.వారి గుర్తుగా సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్ మోహన్ మెడికల్ కాలేజీగా నామకరణం చేయనున్నట్టు ఈ వేదికగా ముఖ్యమంత్రి ప్రకటించారు. అందుకు సంబంధించి వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహకి సూచించారు. మల్లన్నసాగర్‌లో ముంపునకు గురైన 14 గ్రామాల్లో నిజమైన లబ్దిదారులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. త్వరలోనే అధికారులు ఇళ్లలోకి వస్తారని, లబ్దిదారులను ఎంపిక చేసిన తర్వాత నష్టపరిహారం అందిస్తామని వెల్లడించారు.తెలంగాణ నీటి హక్కుల విషయంలో ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. ఒక్క చుక్క నీరు కూడా తెలంగాణ వదులుకోదని స్పష్టం చేశారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, పాలమూరు - రంగారెడ్డి, నల్గొండ జిల్లాకు ఎస్ఎల్బీసీ, ఖమ్మం జిల్లాకు సీతారామసాగర్ లాంటి ప్రాజెక్టులు గత పదేళ్లపాటు పడావు పెట్టకుండా పూర్తి చేసి ఉంటే ఈరోజు నీటి కష్టాలు ఉండేవి కాదన్నారు.1983 నుంచి 2023 వరకు కొనసాగిన ప్రభుత్వాల హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని రద్దు చేయలేదని స్పష్టం చేశారు. పైగా వాటిని మరింత మెరుగ్గా అమలు చేయడమే కాకుండా కొత్త సంక్షేమ పథకాలను ప్రారంభించామని గుర్తుచేశారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయడం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్లలోపు 50 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్, కొత్తగా రాష్ట్రంలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వివరించారు.రుణమాఫీతో పాటు రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రూ. 1.78 లక్షల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిపామని చెప్పారు. సంక్షేమ పథకాలే కాకుండా 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన అంశాన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ,వివేక్ వెంకటస్వామి,ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పి. సుదర్శన్ రెడ్డి,వి. హనుమంతరావు , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్‌తో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

కార్తీక దీపోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, నవంబర్ 19, సత్య దీపిక ఉదయం:

బెల్లంపల్లి పట్టణంలోని నెం. 2 ఏఎంసీ మైదానంలో ఈ నెల 23వ తేదీన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి సంబంధించిన



ఏర్పాట్లను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం కోసం చేపడుతున్న వేదిక నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దీపోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా అన్ని శాఖలు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట్-2 ఇంక్లైన్‌ను సందర్శించిన మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ

- భద్రతా నిబంధనలు పాటిస్తూ జీరో యాక్సిడెంట్ లక్ష్యంగా పనిచేయాలి.

మందమర్రి, నవంబర్ 19, సత్య దీపిక ఉదయం:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గురువారం రోజున ఉదయం ఫస్ట్ షిఫ్ట్‌లో కాసిపేట్-2 ఇంక్లైన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రూప్ ఏజెంట్ మహమ్మద్ ఖదీర్, గ్రూప్ ఇంజనీర్ జీబీ మాధవ్‌లతో కలిసి గనిలోని అండర్‌గ్రౌండ్ 3 సీమ్, ఎంన్2డి డిప్టిక్ట్‌లోని పని ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రత్యేకంగా డిప్టిక్ట్‌లో ఉన్న జియోలాజికల్ డిస్టర్బెన్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్కడ ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గని అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ



సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించడంతోపాటు బొగ్గు నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో విధులు నిర్వహించే సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, 'భద్రతే ప్రథమం' అనే నినాదంతో పనిచేస్తూ జీరో యాక్సిడెంట్ లక్ష్యాన్ని సాధించాలని దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో గని మేనేజర్ బారపాటి రమేష్, సేఫ్టీ ఆఫీసర్ కృష్ణప్రసాద్, సర్వే ఆఫీసర్లు చల్ల తిరుపతి, మహబూబ్ ఖాన్, డిప్టిక్ట్ ఇన్‌ఛార్జ్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన తూడి రాజం

- కుటుంబ సభ్యుల ఉదారతతో నేత్రదానం.

- జనహిత సేవా సమితి ద్వారా 27వ నేత్రదానం.

బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:

మరణించినా తన కళ్ల ద్వారా ఇద్దరికి చూపునందించి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు తూడి రాజం. బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఏరియాకు చెందిన తూడి రాజం (70) గుండెపోటుతో మృతి చెందారు. ఈ క్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్ మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ తమ కుటుంబ సభ్యుడి కళ్ల ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించాలనే గొప్ప సంకల్పంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ మృతుడి కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ తూడి రాజం మృతి బాధాకరమని, అయితే ఆయన మరణానంతరం ఇద్దరికి చూపునిచ్చేలా కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. భార్య తూడి మల్లక్క, కుమారుడు కోడలు తూడి కుమారస్వామి, పుష్పలత దంపతులు, కుమార్తెలు స్రవంతి, మౌనిక, అల్లుళ్లు రామ, ప్రవీణ్‌తో పాటు కుటుంబ సభ్యులు,



బంధువులు దుఃఖాన్ని దిగమింగుకుని నేత్రదానానికి అంగీకరించడం గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు. జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాల్లో ఇది 27వ నేత్రదానమని తెలిపారు. మరణానంతరం మన శరీర భాగాలు బూడిదగా మారి వృథా కాకుండా నేత్ర, అవయవ, శరీరదానాల ద్వారా ఇతరులకు ఉపయోగపడేలా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మరణించిన ఎనిమిది గంటల్లోపు కంటిలోని కార్నియా పొరను సేకరించడం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని వివరించారు. అదేవిధంగా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల అవయవాలను దానం చేయడం ద్వారా అవయవాల కోసం ఎదురుచూస్తున్న ఆరుగురి వరకు ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. శరీరదానం ద్వారా పార్థివదేహాన్ని వైద్య కళాశాలలకు అందించి వేలాది మంది వైద్య విద్యార్థుల బోధనకు, భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు అపోహలను వీడి నేత్ర, అవయవ, శరీరదానాలపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నేత్రదాత కుటుంబ సభ్యులు, వారి మిత్రుడు కొండ రాజశేఖర్, జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, ప్రచార కార్యదర్శి, నేత్రదాన కమిటీ బాధ్యులు డోలి సుకుమార్, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్‌లకు ఆడెపు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదానం అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ తరపున ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

హెచ్ఐవీ నియంత్రణ లక్ష్యాల సాధనలో మంచిర్యాల జిల్లాకు 'సురక్షిత జిల్లా' గుర్తింపు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 95:95:95 లక్ష్యాలను విజయవంతంగా సాధించిన మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 20 సురక్షిత జిల్లాల జాబితాలో స్థానం సంపాదించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారుల బృందం కలెక్టర్ ను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చూపిన అంకితభావం, సమర్థవంతమైన నాయకత్వం, వివిధ శాఖల మధ్య సమన్వయం, అందించిన సహకారంతో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, దిశ బృందం, వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు, చికిత్స సేవలు, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమష్టిగా కృషితో నిర్దేశిత లక్ష్యాలను సాధించగలిగామని తెలిపారు. హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతం చేయడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం, ప్రజలలో అపోహలను తొలగించి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మంచిర్యాల జిల్లాను సురక్షిత జిల్లాగా కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి జి ఎ సి ఎ సి ఎస్ జాయింట్ డైరెక్టర్ (ప్రివెన్షన్) కె.ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, హెచ్ఐవి/ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సుధాకర్ నాయక్, దిశ సిపిఎం నీలిమ, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సిఎస్ఓ రాజేష్, డీఎండీఓ సంతోష్, అధికారులు, మంచిర్యాల సంపూర్ణ సురక్ష కేంద్రం బృందం సభ్యులు పాల్గొన్నారు.

దళిత నాయకుడు సురేష్ పై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి

- దళిత,గిరిజన సంఘ నాయకుల డిమాండ్.

ఆసిఫాబాద్,నవంబర్ 19 , సత్యదీపిక ఉదయం :

ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడు గ్రామంలో మంగళ వారం అదే గ్రామానికి చెందిన దళిత నాయకుడు చాపిడి సురేష్ పై దాడి చేసి గయపర్చిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆసిఫాబాద్ జిల్లా దళిత,గిరిజన సంఘ నాయకులు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన టైగర్ సేన రాష్ట్ర అధ్యక్షులు కొట్నాక కిషన్, ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ అశోక్ మహుల్కర్లు మాట్లాడుతూ నలుగురు పంచుల సమక్షంలో మాట్లాడుతున్న దళిత యువకుడు చాపిడి సురేష్ పై దాడి చేసిన బీ సీ సంఘం నాయకులు బామ్మే



రాజారాం పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడు గ్రామంలో చాపిడి సురేష్ ఇంటి ముందర నిర్మించిన మురికి కాలువ విషయంలో గ్రామ సర్పంచ్ తో గ్రామంలోని ముఖ్య కూడలి వద్ద గ్రామస్తుల సమక్షంలో మాట్లాడుతున్నా సమయంలో నీవు సర్పంచిని అడిగే అంత వడివా అని సాలెగూడ గ్రామంలో బామ్మే రాజారాం అనే బీసీ నాయకుడు కులం పేరుతో తిడుతూ అందరి ముందు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఎడమ చెంప,చేవి తీవ్రంగా వాపు వచ్చిందని,ఒక నిరుపేద దళిత నాయకుడు అన్యాయాన్ని అడిగినందుకు విచక్షణ రహితంగా దాడి చేయడం సరికాదని,సురేష్ తప్పు చేస్తే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చెయ్యాలి తప్ప చట్టాని తన చేతుల్లో తీసుకొని దాడి చేయడం సరికాదని అన్నారు. ఈ విషయంలో ఆసిఫాబాద్ పోలీస్ అధికారులు డిఎస్పి బి.అశోక్, సి ఐ నీలం రవితో , మాట్లాడడం జరిగిందని, వెంటనే అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సురేష్ కు న్యాయం చేయాలని ఆయన పోలీస్ కోరినట్లు తెలిపారు.అనంతరం మాట్లాడిన గిరిజన మహిళ అధ్యక్షురాలు దరావత్ పుష్పాలత, ఆదివాసీ గిరిజన సంఘం టైగర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందూరు దర్మ్,లు మాట్లాడుతూ ఎలాంటి చర్యలను ఏకగ్రీవంగా ఖండిస్తూ,సురేష్ కు పూర్తి మద్దతు తెలియ చేస్తునట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి నగేష్, గిరిజన సంఘం నాయకుడు వినోద్ మహిళా సంఘం నాయకులు రంటేంకి అక్షర,దుర్గం రేవతి తదితరులు పాల్గొన్నారు.